
ఆంధ్రజ్యోతి



ANDHRAJYOTHY

పల్నాడు జిల్లా వార్తలు

5

గురువారం 10 జులై 2025

సోలార్.. బాదుడు

- మిగులు విద్యుత్ ఇస్తున్నా తప్పని భారం
- ఏడాదిగా చెల్లింపులు నిల్..
- వినియోగదారుల ఆగ్రహం
- చార్జీల పేరుతో ప్రతి నెలా రూ.400 నుంచి 500 వసూలు

8





పంచాయతీల్లో.. నిధులు నిల్

- ఆర్థిక సంఘం నిధులు మళ్లింపు
- 7 నెలలుగా ఒక్క రూపాయి ఇవ్వని వైనం
- రూ.70.52 కోట్లు బకాయి

(నరసరావుపేట, ఆంధ్రజ్యోతి)

వర్షాకాలం మొదలైంది. అంటు వ్యాధులు, జ్వరాలు ప్రబలే అవకాశాలు మెండుగా ఉన్నాయంటూ వైద్యాధికారులు హెచ్చరిస్తున్నారు. ఇటువంటి సమయంలో గ్రామాల్లో పారిశుధ్యం మెరుగుదల ఒక ఉద్యమంలా చేపట్టి, ప్రజలకు అంటు వ్యాధులు రాకుండా కాపాడాల్సిన బాధ్యత ప్రభుత్వం మీద ఉంది. స్థానిక సంస్థల్లో ప్రజల మౌళిక వసతులకు సంబంధించిన పనులను చేపట్టాలని కేంద్రం 15వ అర్థిక సంఘం నిధులను విడుదల చేసింది. ఈ నిధులను గ్రామాల్లో తాగునీటి పథకాల అభివృద్ధి, పారిశుధ్యం మెరుగుదల, మరుగుదొడ్ల నిర్మాణం, వ్యర్థాల నిర్వహణ తదితర పనులకు వినియోగించాలి. దీనిలో భాగంగా గత డిసెంబరు నెలలో పల్నాడు.. గుంటూరు.. బాపట్ల జిల్లాలకు రూ. 70.52 కోట్ల నిధులను కేంద్రం విడుదల చేసింది. అయితే రాష్ట్ర ప్రభుత్వం ఈ నిధులను పంచాయతీల ఖాతాలకు జమ చేయకుండా దారి మళ్లించినట్లు తెలుస్తోంది. దీంతో గ్రామాలలో కనీసం పారిశుధ్య పనులను నిర్వహించ లేని దుస్థితి నెలకొంది. ఆర్థిక సంఘం నిధులు పంచాయతీల బ్యాంకు ఖాతాలకు నేరుగా జమ చేయాలని సర్పంచులు కోరుతున్నా ప్రభుత్వం లెక్కచేయడంలేదు. వెనువెంటనే నిధులు విడుదల చేయకపోతే ఉద్యమమే శరణ్యమని సర్పంచ్‌లు చెబుతున్నారు.

నేడు బడి పండుగ

- ఉపాధ్యాయులు.. తల్లిదండ్రుల ఆత్మీయ సమావేశాలు
- విద్యాలయాల్లో విస్తృత ఏర్పాట్లు
- హాజరుకానున్న 3.04 లక్షల మంది తల్లిదండ్రులు

బడి పండుగకు విద్యాలయాలు ముస్తాబయ్యాయి. జిల్లాలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు, జూనియర్ కళాశాలల్లో గురువారం పండుగ వాతావరణంలో విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశాలు జరగనున్నాయి. ప్రభుత్వ పాఠశాలల్లో మెరుగైన బోధన, మౌలిక వసతులపై తల్లిదండ్రులకు విస్తృత అవగాహన కల్పించడంతో పాటు ఉపాధ్యాయులు తల్లిదండ్రుల మధ్య స్నేహ పూర్వకమైన వాతావరణం నెలకొల్పి తద్వారా విద్యార్థుల భవిష్యత్‌కు బంగారు బాట లక్ష్యంగా మెగా పేరెంట్స్ మీట్‌ను కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత గత ఏడాది నిర్వహించింది. ఇది విజయవంతం కావడంతో పాటు సత్ఫలితాలు ఇచ్చింది. దీంతో ఈ ఏడాది కూడా మెగా పేరెంట్స్ మీట్ ను నిర్వహణకు ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. దీంతో జిల్లాలోని అన్ని పాఠశాలలు మెగా పేరెంట్స్ మీట్‌కు సిద్ధమయ్యాయి. కాగా విద్యార్థులు, వారి తల్లిదండ్రులు ఈ కార్యక్రమానికి హాజర య్యేందుకు ఉత్సాహం చూపుతుండటంతో పండు గ వాతావరణంలో బడి పండుగకు అధికారులు ఏర్పాట్లు చేశారు.

- జిల్లా స్థాయి సమావేశం లింగంగుంట్ల హైస్కూల్‌లో..
- ఏర్పాట్లపై కలెక్టర్ అరుణ్‌బాబు సమీక్ష



శంకరభారతీపురం పాఠశాలలో ఏర్పాటు చేసిన బడి పండుగ ఫ్లెక్సీ

(నరసరావుపేట, ఆంధ్రజ్యోతి)

బడి పండుగకు విద్యాలయాలు ముస్తాబు అవుతున్నాయి. జిల్లాలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు, జూనియర్ కళాశాలల్లో గురువారం పండగ వాతావరణంలో ఉపాధ్యాయులు.. విద్యార్థుల తల్లిదండ్రుల ఆత్మీయ సమావేశాలు నిర్వహిస్తున్నారు. ఇందుకు సంబంధించి బడుల్లో విస్తృత ఏర్పాట్లు చేశారు. 3.04 లక్షల మంది తల్లిదండ్రులు హాజరు కానున్నారు. కలెక్టర్ అరుణ్ బాబు ఏర్పాట్లపై బుధవారం విద్యా శాఖ అధికారులతో సమీక్షించారు. గతంలో కేవలం ప్రభుత్వ పాఠశాలలకు మాత్రమే (మిగతా 8వ పేజీలో)

ఇసుక క్వారీలకు.. సింగిల్ టెండర్

- అన్ని అనుమతుల బాధ్యత ఏపీసీఆర్‌డీఏదే
- ఇసుక కమిటీ ద్వారా ఏజెన్సీకి నగదు చెల్లింపు

బస్సుల కండీషన్‌లో నిర్లక్ష్యం వద్దు

- మహిళలకు ఉచిత ప్రయాణం సమర్థవంతంగా నిర్వహించేందుకు సిద్ధంగా ఉండాలి
- ఆర్టీసీ ఈడీ నాగేంద్రప్రసాద్

నేటి నుంచి ఏఎన్‌యూ దూరవిద్య పరీక్షలు

- రాష్ట్ర వ్యాప్తంగా 114 పరీక్ష కేంద్రాలు ఏర్పాటు

సీటీ శాఖలో జోనల్ ఆర్వోకు గ్రీన్ సిగ్నల్

8

- మంత్రి పయ్యావుల సూత్రప్రాయ అంగీకారం
- వైసీపీ హయాంలో అడ్డగోలు సంస్కరణలు

సుఖీభవ అర్హులు 2,44,124 మంది

- ఆర్‌ఎస్‌కేలలో జాబితాలు
- జాబితాలో లేని వారికి 13 వరకు నమోదుకు అవకాశం



నరసరావుపేట : రావిపాడులో సుఖీభవ అర్హుల జాబితాను వెల్లడిస్తున్న వ్యవసాయ శాఖ జేడీ ఎం జగ్గారావు

(నరసరావుపేట, ఆంధ్రజ్యోతి)

జిల్లాలో అన్నదాత సుఖీభవ పథకం అమలకు సర్వం సిద్ధమవుతోంది. వ్యవసాయ శాఖ అధికారులు అర్హులైన అన్నదాతల జాబితాలను రైతు సేవా కేంద్రాల్లో బుధవారం ప్రకటించారు. 2,44,124 మంది రైతులను సుఖీభవకు అర్హులుగా గుర్తించారు. గ్రామాల వారీగా రైతుల జాబితాలను సిద్ధం చేశారు. రైతు సేవా కేంద్రాల్లో ప్రకటించిన జాబితాల్లో పేరు లేని రైతులకు మరో అవకాశం ప్రభుత్వం కల్పించింది. ఈ నెల 13 వరకు అర్హులైన రైతులు తమ పేర్లను రైతు సేవా కేంద్రాల్లో నమోదు చేసుకొవచ్చని వ్యవసాయ శాఖ జేడీ ఎం జగ్గారావు తెలిపారు. ఇలా రైతుల నుంచి వచ్చిన అభ్యర్థనలను మరో సారి పరిశీలించి అర్హులైన వారి తుది జాబితాలను 16న విడుదల చేసే అవకాశం ఉంది. 18 కల్లా రైతుల ఖాతాల్లో సుఖీభవ సొమ్ములు జమ చేసేందుకు ప్రభుత్వం ఏర్పాట్లు చేస్తోంది. ప్రభుత్వ ఉద్యోగులు.. ఐటీ చెల్లింపులు చేస్తున్నవారిని అనర్హులుగా నిర్ధారించారు.

రైతు సేవా కేంద్రాల్లో ప్రకటించిన జాబితాలలో తమ పేరు ఉందో లేదో అని తెలుసుకు నేందుకు వచ్చిన రైతులతో కేంద్రాల్లో కోలాహలం నెలకొంది. రీసర్వే చిక్కుల వల్ల కొందరు రైతులు సుఖీభవను కోల్పోతున్నారు. అయితే కౌలు రైతులను ఇంకా పథకంకు ఎంపిక చేయలేదు. కౌలు రైతులు పంటలు సాగు చేసిన అనంతరం ఈ క్రాప్ నమోదు అయిన కౌలు రైతులకు సుఖీభవను అందించనున్నారు. అంటే కౌలు రైతులు ఈ క్రాప్ నమోదు అయ్యే వరకు వేచి చూడాల్సిందే. రైతు సేవా కేంద్రాలతో పాటు అన్నదాత సుఖీభవ వెబ్‌సైట్ ద్వారా కూడా అర్హత తెలుసుకోవచ్చు. ఆధార్ నంబరు ఎంటర్ చేస్తే అర్హత ఉందో లేదో తెలుస్తుంది. అలాగే మన మిత్ర యాప్ ద్వారా కూడా స్టేటస్ తెలుసుకోవచ్చు. అర్హత జాబితాలో పేర్లు నమోదు కాకపోతే రైతు సేవా కేంద్రంలో స్టేటస్ తెలుసుకుని అక్కడ సిబ్బంది సూచించే పత్రాలను సమర్పిస్తే అర్హతను పరిశీలిస్తారు. దీని వలన తుది జాబితాలో అర్హత పొందే అవకాశం ఉంది. జేడీ ఎం జగ్గారావు మాట్లాడుతూ రైతు సేవా కేంద్రాల్లో ఉన్న జాబితాల్లో పేరు ఉందో లేదో రైతులు పరిశీలించుకోవాలన్నారు. పేరు లేనట్లయితే ఈ నెల 13 వరకు నమోదు చేసుకొనే అవకాశాన్ని ప్రభుత్వం కల్పించిందని చెప్పారు. ఏమైనా సందేహాలు ఉంటే రైతు సేవా కేంద్రాల్లో సిబ్బందిని కలసి తెలుసుకోవాలిని అయన సూచించారు. అర్హులందరికి అన్నదాత సుఖీభవను ప్రభుత్వం అందిస్తుందని చెప్పారు.



గుండ్లకమ్మపై నిర్మాణంలో ఉన్న బ్రిడ్జి

గుండ్లకమ్మపై బ్రిడ్జి నిర్మాణం

- 12 కిలోమీటర్ల తగ్గనున్న ప్రయాణం

నూజెండ్ల, జూలై 9 (ఆంధ్రజ్యోతి): మండలంలోని గుండ్లకమ్మ నదిపై రూ.16.85 కోట్లతో చేపట్టిన బ్రిడ్జి నిర్మాణ పనులు వేగవంతమయ్యాయి. అడ్డుగా ఉన్న విద్యుత్ స్తంభాలను ఇటీవల తొలగించారు. దీంతో పనులు ఊపందుకున్నాయి. పాత నాగిరెడ్డి, కొత్తనాగిరెడ్డిపల్లి, లింగముక్కపల్లి, తంగిరాల తదితర గ్రామాలకు రోడ్డు సౌకర్యం లేక నది దాటేందుకు ఇబ్బంది పడుతుండేవారు. ప్రస్తుతం బ్రిడ్జి నిర్మాణ పనులు ఊపందుకోవడంతో ఆయా గ్రామాల ప్రజలకు ప్రయాణ కష్టాలు తప్పనున్నాయి. బ్రిడ్జి నిర్మాణం ద్వారా హైవే నుంచి అందుగులపాడు గ్రామం నుంచి కురిచేడు దర్శి, ఒంగోలులకు రాకపోకలు సాగించే ప్రయాణికులకు సుమారు 12 కిలోమీటర్ల మేర దూరం తగ్గనుంది. గ్రామీణ సడక్ యోజన పథకం ద్వారా ఇప్పటికే రూ.4 కోట్లతో రోడ్డు నిర్మాణం చేపట్టారు.

మార్కెట్ కమిటీ చైర్మన్‌గా వీరస్వామి



పిడుగురాళ్ల, జూలై 9 (ఆంధ్రజ్యోతి): పిడుగురాళ్లలోని నందమూరి తారక రామారావు వ్యవసాయ మార్కెట్‌కమిటీ అధ్యక్షుడిగా పిడుగురాళ్లకు చెందిన తురకా వీరస్వామి నియమితులయ్యారు. ఈ మేరకు కమిటీని నియమిస్తూ స్పెషల్ చీఫ్ సెక్రటరి రాజశేఖర్ బుధవారం ఉత్తర్వులు జారీ చేశారు. మార్కెట్ కమిటీ గౌరవ అధ్యక్షుడిగా ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు, చైర్మన్‌గా తురకా వీరస్వామి, వైస్ చైర్మన్‌గా షేక్ మీరాసాహెబ్, సభ్యులుగా చల్లగుండ్ల రూబెన్, దూదేకుల ఖాశింబీ, గరికపాటి విజయలక్ష్మి, జక్కుల తిరుపతయ్య, నెక్కంటి భూలక్ష్మి, పాదర్తి రాజేశ్వరి, పణితి ఇంద్ర, సఫావత్ వెంకటేశ్వర్లు నాయక్, షేక్ సబీర్, తుల్లిబిల్లి రమణ, ఆత్మకూరి బాలభారతి, బచ్చు సురేష్‌బాబు, పలుచూరి ధనుంజయరావు నియమితులయ్యారు. అదేవిధంగా స్థానిక పీఏసీఎస్ అధ్యక్షులు, వ్యవసాయశాఖ ఏడీఏ, మున్సిపల్ చైర్‌పర్సన్, జిల్లా మార్కెటింగ్ అధికారిని సభ్యులుగా నియమిస్తూ జీవో జారీచేశారు. మార్కెట్ కమిటీ నియామకంలో పిడుగురాళ్ల, మాచవరం మండలాలకు సంబంధించి అన్ని సామాజికవర్గాలకు సమప్రాధాన్యత ఇస్తూ, కూటమి పార్టీ నేతలకు కమిటీలో చోటు కల్పించారు. మార్కెట్ కమిటీ ద్వారా రైతుల ప్రయోజనాలను కాపాడే విధంగా పనిచేస్తామని చైర్మన్‌వీరస్వామి తెలిపారు.




మాచవరం-తురకపాలెం గ్రామాల మధ్య లో లెవల్ చప్టా

ప్రమాదకరంగా .. లో లెవల్ చప్టాలు

- బ్రిడ్జిలు నిర్మించాలని ప్రజల వేడుకోలు

మాచవరం, జూలై 9 (ఆంధ్రజ్యోతి): వర్షాల సమయంలో మండలం లోని పలు గ్రామాల మధ్య ఉన్న లోలెవల్ చప్టాలతో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. చప్టాలపై వర్షపు నీరు ప్రవాహ సమయంలో రాక పోకలు స్తంభించి పోతున్నాయి. దీంతో ఆయా గ్రామాలకు ఇతర ప్రాంతాలతో సంబంధాలు తెగిపోతున్నాయి. అత్యవసరంగా ఆస్పత్రులకు వెళ్లేందుకు కూడా గ్రామీణులు ఇబ్బందులు పడుతున్నారు. ఎన్నో ఏళ్లుగా లోలెవల్ చప్టాలతో అల్లాడుతున్నా పాలకులు పట్టించుకోవడం లేదని గ్రామీణులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. నాగేశ్వరపురం తండా, బెల్లంకొండ మండలం గ్రామాల మధ్యలో పిల్లేరువాగు చప్టాపై అధ్వానంగా మారింది. పాచితో వాహనాలు కూడా వాగులోకి జారిపోతున్నాయని చోదకులు తెలిపారు. వేమవరం, చెన్నాయపాలెం గ్రామాల మధ్య ఉన్న చప్టాపై వాహన చోదకులు, పాదచారులు ఇబ్బందులు పడుతున్నారు. మాచవరం నుంచి పిన్నెల్లి మార్గంలో పొటేళ్ల వాగు చప్టాపైన, గాంధీ నగరం సమీపంలోని చప్టాపై వర్షాల సమయంలో రాకపోకలు నిలిచి పోతున్నాయి. లోలెవల్ చప్టాల వద్ద బ్రిడ్జిలు నిర్మించి తమ ప్రాణాలతో పాటు జీవాలను కాపాడాలని ప్రజలు కోరుతున్నారు.



నాగేశ్వరపురం తండా వద్దలోలెవల్ చప్టా

ప్రపంచ జనాభా దినోత్సవ వేదిక వెలగపూడి

- రేపటి కార్యక్రమానికి హాజరుకానున్న సీఎం చంద్రబాబు
- సచివాలయం సమీపంలో ఏర్పాట్లు.. పరిశీలించిన కలెక్టర్, ఎస్పీ

తుళ్లూరు (వెలగపూడి), జూలై 9 (ఆంధ్రజ్యోతి): శుక్రవారం ప్రపంచ జనాభా దినోత్సవం. వెలగపూడి సచివాలయం సమీపంలో ఈ కార్యక్రమానికి వేదిక ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు హాజరుకానున్నారు. ఈ నేపథ్యంలో ఇందుకు సంబంధించి భారీగా ఏర్పాట్లను చేస్తున్నారు. బుధవారం కలెక్టర్ నాగలక్ష్మి, ఎస్పీ సతీష్‌కుమార్, జేసీ బార్గవ తేజ ఆయా ఏర్పాట్లను పరిశీలించారు. సభా స్థలి, బారికేడింగ్, వాహనాల పార్కింగ్, సిట్టింగ్, తాగునీరు, పారిశుధ్య పనుల ఏర్పాట్లపై అధికారులతో చర్చించి పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో శ్రీనివాసరావు, సీపీ వో శేషశ్రీ, డీపీవో నాగసాయి కుమార్, డ్వామా పీడీ శంకర్, జిల్లా వ్యాధి నిరోధక టీకాల అధికారి డాక్టర్ శ్రావణ్‌బాబు, డీఎస్పీ మురళీకృష్ణ, ఎంపీడీవో శిల్ప, తహసీల్దారు సుజాత పాల్గొన్నారు.

సభా స్థలి వద్ద ఏర్పాట్లను పరిశీలిస్తున్న కలెక్టర్ నాగలక్ష్మి, ఎస్పీ సతీష్‌కుమార్



సూర్యఘర్‌తో నాణ్యమైన విద్యుత్

- మిగులు విద్యుత్ విక్రయంతో లబ్ధి
- ట్రాన్స్‌కో ఎస్ఈ విజయ్‌కుమార్

ఈపూరు, జూలై 9 (ఆంధ్రజ్యోతి): సూర్య ఘర్ పథకం ద్వారా వినియోగదారులకు నాణ్యమైన విద్యుత్ అందుతుందని ట్రాన్స్‌కో ఎస్ఈ విజయ్‌కుమార్ తెలిపారు. మండలంలోని ముప్పాళ్ళ, ఊడిజర్ల సబ్‌స్టేషన్లను బుధవారం ఎస్ఈ పరిశీలించారు. ఆయా సబ్‌స్టేషన్లలోని సమస్యలను సిబ్బందిని అడిగి తెలుసుకుని ఆవరణలో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా నిర్వహించిన విలేకర్ల సమావేశంలో ఎస్ఈ మాట్లాడుతూ సూర్యఘర్ పథకానికి ప్రభుత్వం రాయితీ ఇస్తుందన్నారు. ఎస్సీ, ఎస్టీలకు ఉచితంగా, బీసీ, ఓసీలకు వాడకాన్ని బట్టి రాయితీ అందుతుందన్నారు. సోలార్‌తో నాణ్యమైన విద్యుత్ పొంది, మిగులు విద్యుత్‌ను విక్రయించుకోవడం ద్వారా ఆర్థికంగా లబ్ధి పొందవచ్చన్నారు. నక్సల్స్ ప్రభావతి ప్రాంతాలను గుర్తించి ఎల్‌డబ్ల్యూసీ పథకం ద్వారా త్రీఫేస్ విద్యుత్‌ను 24 గంటలు అందించే పనులు పూర్తి చేశామన్నారు. ఈ పథకం ద్వారా ఈపూరు మండలంలోని బొమ్మరాజుపల్లిలో రూ.80 లక్షలతో, అంగులూరులో పనులు జరుగు తున్నాయన్నారు. సమావేశంలో ఏడీఈ భవనం వెంకటేశ్వరరెడ్డి, ఏఈ గాంధీబాబు పాల్గొన్నారు.



సిబ్బందితో మాట్లాడుతున్న ఎస్ఈ విజయ్ కుమార్

బార్ అసోసియేషన్ అధ్యక్షుడిగా కుమారస్వామి



పిడుగురాళ్ల, జూలై 9 (ఆంధ్రజ్యోతి): పిడుగురాళ్ల బార్ అసోసియేషన్ అధ్యక్ష ఎన్నిక బుధవారం బార్ అసోసియేషన్ హాలులో జరిగింది. 2025-26 సంవత్సరానికి నూతన అధ్యక్షుడిగా కుమారస్వామి, ఉపాధ్యక్షురాలిగా భవాని, ప్రధాన కార్యదర్శిగా కోపూరి వెంకటేశ్వర్లు, జాయింట్ సెక్రటరీగా మాణిక్యం, కోశాధికారిగా ఎం లోకేశ్వరి, లైబ్రేరియన్‌గా కోటేశ్వరరావులను ఎన్ను కున్నారు. సీనియర్ న్యాయవాది చెన్నయ్య ఎన్నికల ప్రక్రియను నిర్వహించారు. అనంతరం నూతన కమిటీకి సీనియర్ న్యాయవాది రెడ్డి సాంబశివరావు తదితరులు శుభాకాంక్షలు తెలిపారు.

క్రీడల అభివృద్ధి.. క్రీడాకారులకు ప్రోత్సాహం

- సత్తెనపల్లిలో ఇండోర్ స్టేడియం ప్రారంభోత్సవంలో మంత్రి రామ్‌ప్రసాదరెడ్డి

సత్తెనపల్లి, జూలై 9 (ఆంధ్రజ్యోతి) : రాష్ట్రంలో క్రీడల అభివృద్ధితో పాటు క్రీడాకారులను ప్రభుత్వం ప్రోత్సహిస్తుందని రాష్ట్ర క్రీడల శాఖ మంత్రి రామ్‌ప్రసాదరెడ్డి తెలిపారు. రైల్వేస్టేషన్ రోడ్డులో నిర్మించిన ఇండోర్ స్టేడియంను బుధవారం రాత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో మంత్రి మాట్లాడుతూ వైసీపీ ఐదేళ్లలో క్రీడా ప్రాంగణం అభివృద్ధికి నోచుకోలేదని, తాము రూ.5 కోట్లతో నిర్మాణం పూర్తి చేసి ప్రారంభించామన్నారు. సీఎం చంద్రబాబు క్రీడలపై మక్కువ చూపుతూ క్రీడాకారులను ప్రోత్సహిస్తున్నారన్నారు. దేశంలోనే ఆంధ్రప్రదేశ్ క్రీడాకారులకు మంచి గౌరవం ఉందన్నారు. ఆడు దాం ఆంధ్రా పేరుతో వైసీపీ ప్రభుత్వం 40 రోజుల్లో రూ.119 కోట్ల ప్రజాధనాన్ని దుర్వినియోగం చేసిందన్నారు. సత్తెనపల్లిలో మిగిలిన పనులకు నిధులు కేటాయించి ఆరేడు నెలల్లో ప్రజలకు పూర్తిస్థాయిలో స్టేడియాన్ని అందుబాటులోకి తెస్తామన్నారు. ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ మాట్లాడుతూ గత టీడీపీ ప్రభుత్వ హయాంలో పనులు ప్రారంభించగా, కూటమి అధికారంలోకి వచ్చాకే స్టేడియంను ప్రారంభించామన్నారు. తొలుత రెండు బ్యాడ్మింటన్ కోర్టులను ప్రారంభించిన మంత్రి, ఎమ్మెల్యే కొద్దిసేపు బాడ్మింటన్ ఆడారు. ఫుట్‌బాల్‌లో ప్రతిభ చూపిన సుగాలీకాలనీ హైస్కూల్ క్రీడాకారులను సన్మానించారు. కార్యక్రమంలో ఆర్డీవో రమణాకాంత్‌రెడ్డి, టీడీపీ నేతలు నాగోతు శౌరయ్య, రామస్వామి, శ్రీనివాసరావు, మస్తాన్‌వలి, శోభారాణి, ఆంజనేయులు, అమరేశ్వరరావు, నాగేశ్వరరావు, నరసింహారావు, ఎస్.శ్రీనివాసరావు, శంకరరావు పాల్గొన్నారు.



ఇండోర్ స్టేడియాన్ని ప్రారంభిస్తున్న మంత్రి రామ్‌ప్రసాదరెడ్డి, ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ

సీఎంఏ ఫలితాల్లో మాస్టర్ మైండ్స్
విద్యార్థుల ప్రభంజనం



సమావేశంలో మాట్లాడుతున్న మట్టుపల్లి మోహన్

గుంటూరు (విద్య) జులై 9 ఆంధ్రజ్యోతి): జాతీయస్థాయిలో ది ఇన్స్టిట్యూట్ ఆఫ్ అకౌంట్స్ ఆఫ్ ఇండియా విడుదల చేసిన సీఎంఏ ఫలితాల్లో మాస్టర్ మైండ్స్ విద్యార్థులు జాతీయ స్థాయిలో ర్యాంకులతో ప్రభంజనం సృష్టించారని సంస్థల అడ్మిన్ అడ్వైజర్ మట్టుపల్లి మోహన్ వెల్లడించారు. మంగళవారం గుంటూరులోని మెయిన్ క్యాంపస్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. జాతీయ స్థాయిలో తమ విద్యార్థులు పెనుగొండ సాయి రాఘవేంద్ర రెడ్డి 4 ర్యాంకు మట్టుపల్లి గాయత్రి శ్రావ్య 5, మైత్రికా చోప్రా, బండి రెడ్డి మహేశ్వర్ 6, తోలేటి మనోజ్ఞ, పి కౌశిక్ రాజ్, అద్దేపల్లి విజేత 8వ ర్యాంకు కొండారపు పూర్ణచందు, కురుబ దీక్షిత్ 9 వ ర్యాంకు సముద్రాల సాత్విక, తులసి గౌతమ్ కుమార్ 10వ ర్యాంకు సాధించినట్లు వివరించారు. జాతీయ స్థాయిలో 10 ర్యాంకుల్లో 11 మంది విద్యార్థులు మాస్టర్ మైండ్‌కు చెందిన వారేనని వెల్లడించారు. విద్యార్థులను అధ్యాపకులు, సిబ్బంది అభినందించారు.

గ్రామాలు పరిశుభ్రంగా ఉండాలి

● కార్యదర్శులకు డీపీవో ఆదేశాలు

రాజుపాలెం, జూలై 9 (ఆంధ్రజ్యోతి): గ్రామాలను పరిశుభ్రంగా ఉంచే బాధ్యత ఆయా పంచాయతీల కార్యదర్శులదేనని డీపీవో నాగేశ్వరరావునాయక్ తెలిపారు. మండలంలోని గణపవరం గ్రామాన్ని బుధవారం డీపీవో సందర్శించారు. ఈ సందర్భంగా ఇంటింటికి తిరిగి ప్రజలతో మాట్లాడారు. ప్రతిరోజు చెత్త సేకరణ జరుగుతుందా అని ప్రజలను అడిగి తెలుసుకున్నారు. గృహాల్లోని వ్యర్థాలను గ్రీన్ అంబాజిడర్లకు అందజేసి, నివాస పరిసరాలను పరిశుభ్రంగా ఉండేలా చూసుకోవాలని ప్రజలకు సూచించారు. పరిసరాల పరిశుభ్రతతో ప్రజలు ఆరోగ్యంగా ఉంటారని, తద్వారా ఆర్థికంగా అభివృద్ధి చెందుతారన్నారు.


గణపవరంలో ప్రజలతో మాట్లాడుతున్న డీపీవో నాగేశ్వరరావు నాయక్

లేబర్‌కోడ్ నిర్ణయాన్ని వెనక్కు తీసుకోవాలి

సీఐటీయు రాష్ట్ర కార్యదర్శి షేక్ ముజుఫర్ అహ్మద్ ● నరసరావుపేటలో సార్వత్రిక సమ్మె.. కార్మికుల ర్యాలీ

నరసరావుపేట టౌన్, జూలై 9 (ఆంధ్రజ్యోతి): లేబర్ కోడ్ అమలు నిర్ణయాన్ని వెనక్కు తీసుకోవాలని సీఐటీయు రాష్ట్ర కార్యదర్శి షేక్ ముజుఫర్‌అహ్మద్ డిమాండ్ చేశారు. బుధవారం సార్వత్రిక సమ్మెలో భాగంగా నరసరావుపేటలో కార్మికులు ర్యాలీ నిర్వహించి, ధర్నా చేశారు. ఈ సందర్భంగా ముజుఫర్‌అహ్మద్ మాట్లాడుతూ స్వాతంత్రం రాకముందు సాధించుకున్న కార్మిక చట్టాలను నరేంద్రమోదీ ప్రభుత్వం కాలరాస్తుందన్నారు. లేబర్‌కోడ్ అమలు చేస్తే కార్మిక వర్గానికి తీరని నష్టం జరుగుతుందన్నారు. 8 గంటల పని విధానం, ఈఎస్ఐ, పీఎఫ్ తదితరాలు రద్దు అవుతాయన్నారు. కార్యక్రమంలో సీఐటీయు జిల్లా ప్రధాన కార్యదర్శి ఆంజనేయులునాయక్, జిల్లా కన్వీనర్ శివకుమారి, నాయకుడు షేక్ సిలార్ మసూద్, ఎంసీపీ ఐయూ రెడ్‌బాషా, కృష్ణ, ఏడుకొండలు, పీడీఎం నాయకులు వెంకటేశ్వరరావు, ఏఐటీయుసీ రాంబాబు,మస్తాన్‌వలి,కోటిరెడ్డి, సుబ్బారావు పాల్గొన్నారు.



నరసరావుపేటలో కార్మిక సంఘాలు, ప్రజా సంఘాలు నిర్వహిస్తున్న భారీ ర్యాలీ

ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డికి క్షమాపణలు చెప్పాలి


ప్రభుత్వ చీఫ్‌విప్ జీవీ ఆంజనేయులు

వినుకొండ, జూలై 9 (ఆంధ్రజ్యోతి): నెల్లూరు జిల్లా కోవూరు ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డిపై సభ్య సమాజం తలదించుకునేలా వైసీపీ నేత నల్లపురెడ్డి ప్రసన్న కుమార్‌రెడ్డి చేసిన జుగుప్సాకర వ్యాఖ్యలను ప్రభుత్వ చీఫ్‌విప్ జీవీ ఆంజనేయులు ఖండించారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ తల్లిని, చెల్లిని దూషించే జగన్, వైసీపీ నేతల నుంచి ఇంత కంటే హుందాతనమైన భాషను ఆశించలేమని, మహిళల వ్యక్తిత్వంపై అసభ్యకర వ్యాఖ్యలు చేయడం హేయనీయమన్నారు. నారా భువనమ్మ దగ్గర నుంచి మొన్న అమరావతి మహిళలను, నేడు వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డిని దూషించడం చూస్తే మహిళల పట్ల వైసీపీ నేతలకు ఎంత చులకన భావం ఉందో అర్థమవుతుందన్నారు. తక్షణమే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డికి వైసీపీ నేతలు క్షమాపణ చెపాల్పని, లేకుంటే మహిళలు ఆదిపరాశక్తులై కీచక వైసీపీ నేతలను తరిమికొట్టడం ఖాయమన్నారు.

6 నెలల తర్వాత
టెయిల్‌పాండ్ ప్రాజెక్టులో విద్యుదుత్పత్తి

రెండు యూనిట్లను పరిశీలించిన శ్రీశైలం ప్రాజెక్టు సీఈ తిరుమల ప్రసాద్


ప్రాజెక్టు ఇంజనీర్లతో చర్చిస్తున్న శ్రీశైలం ప్రాజెక్టు సీఈ జి.తిరుమల ప్రసాద్

రెంటచింతల, జూలై 9 (ఆంధ్రజ్యోతి) : నాగార్జున సాగర్ టెయిల్‌పాండ్ విద్యుత్ ప్రాజెక్టులో బుధవారం రెండు యూనిట్ల ద్వారా విద్యుత్ ఉత్పత్తిని ప్రారంభించారు. కిందటేడాది డిసెంబర్ 13 తరువాత కరెంట్‌ను తయారీ చేయడం ఇదే ప్రథమం. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా శ్రీశైలం ప్రాజెక్టు సీఈ జి.తిరుమల ప్రసాద్ హాజరయ్యారు. ఉద్యోగులతో ప్రత్యేకంగా సమావేశమయ్యారు. 2026 మార్చి 31 వరకు 78 ఎంయుల విద్యుత్ తయారు చేయాలనేది టార్గెట్‌గా నిర్ణయించారని గతేడాదిలా లక్ష్యాన్ని అధిగమించాలని గుర్తు చేశారు. రెండు యూనిట్లను, ఎంసీఆర్‌ను, 20 రేడియల్ క్రస్ట్‌గేట్లను పరిశీలించి ఉద్యోగులకు పలు సూచనలు చేశారు. బుధవారం రాత్రి 7 గంటల వరకు 322 మెగావాట్ల విద్యుత్‌ను తయారు చేయగా టేల్‌రేస్ ఛానల్ ద్వారా కృష్ణానదిలోకి 8799 క్యూసెక్కుల నీటిని విడుదల చేశారు. ప్రసుత్తం రిజర్వాయర్‌లో 7.0800 టీఎంసీల నీరుండగా ఈ నీరు 75.50 మీటర్లకు సమానం. సీఈ జి.తిరుమల ప్రసాద్‌ను దుశ్శాలువాలతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఎస్ఈ వేంకటరమణ, జీఎం శ్రీనివాస్, ఈఈ సుబ్రహ్మణ్యం, నాగరాజు, ఏడీఈ రత్తయ్య, సుబ్బారావు,రాజేష్ పాల్గొన్నారు.

యువకుడి హత్య కేసులో వీడిన మిస్టరీ

వివాహేతర సంబంధానికి అడ్డుగా ఉండడమే కారణం

గుంటూరు, జూలై 9 (ఆంధ్రజ్యోతి) : నల్లపాడు పోలీస్ స్టేషన్ పరిధిలోని తురకపాలెం రోడ్డులో జరిగిన కరిముల్లా హత్య కేసులో మిస్టరీ వీడింది. వివాహేతర సంబంధానికి కరిముల్లా అడ్డుగా ఉన్నాడని కారణంతోనే ఈ హత్య చేసినట్లు పోలీసులు విచారణలో తేలింది. శ్యామలనగర్ మూడో లైన్‌కి చెందిన చాగంటి శివరామరాజు ఫైనాన్స్ వ్యాపారం చేస్తుంటాడు. ఈ క్రమంలో స్తంభాలగరువు రెండోలైన్‌లోని రాజ్యలక్ష్మి నగర్ కు చెందిన కరిముల్లా వదినతో శివరామరాజుకు వివాహేతర సంబంధం ఏర్పడింది. ఇదిలా ఉంటే కొంతకాలంగా కరిముల్లాకు, ఆయన భార్యకు మధ్య మనస్పర్థలు వచ్చి విడిపోయారు. కరిముల్లా భార్య కూడా ఆయన వదిన వద్దే ఉంటుంది. కాపురానికి రమ్మని ఎన్నిసార్లు కరిముల్లా అడిగినా ఆమె నిరాకరించింది. దీంతో తన భార్యపై కూడా కరిముల్లాకు అనుమానం వచ్చింది. దీంతో శివరామరాజుపై కరిముల్లా కక్ష పెంచుకున్నాడు. ఈ వ్యవహారం వారి మధ్య గొడవలకు కారణమైంది. దీంతో ఎలాగైనా కరిముల్లాను అడ్డుతొలగించుకోవాలనుకున్నాడు శివరామరాజు. ఇందుకు తనస్నేహితుడైన స్తంభాలగరువు మూడో లైనుకు చెందిన లావునూరి మధుసూదన్‌రెడ్డికి డబ్బు ఆశ చూపి కరిముల్లాను చంపాలని శివరామరాజు ప్రోత్సహించాడు. దీంతో మధుసూదన్‌రెడ్డి 15 రోజులుగా కరిముల్లాతో మరింత సన్నిహితంగా ఉంటున్నట్లు నటించాడు. గత ఆదివారం మధుసూదనరెడ్డి తన ఆటోలో కరిముల్లాను తురకపాలెం రోడ్డులోకి తీసుకు వెళ్లి కరిముల్లాకు మద్యం తాగించాడు. ఆ తర్వాత అరటి కాయల కత్తితో గొంతు కోసి చంపేశాడు. మృతదేహాన్ని పక్కనే ఉన్న చెట్ల పొదల్లోకి నెట్టి ఇంటికి వచ్చేసాడు. ఈ క్రమంలో నల్లపాడు పోలీసులు ఈ కేసులో నిందితులైన మధుసూదన్ రెడ్డి, శివరామరాజులను అదుపులోకి తీసుకొని విచారిస్తున్నారు. తొలుత శివరామరాజు ఈ హత్యతో తనకి ఎటువంటి సంబంధం లేదని శివరామరాజు వాదించినప్పటికీ, మధుసూదన్ రెడ్డి చెప్పిన వివరాలు ప్రకారం పోలీసులు విచారించగా శివరామరాజు ఆదేశాల మేరకే ఈ హత్య జరిగినట్లు నిర్ధారించారు. కేసును పోలీసులు అన్ని కోణాల్లో విచారిస్తున్నారు.

గంజాయి తాగుతున్న ఇద్దరు యువకుల అరెస్టు

గుంటూరు కార్పొరేషన్, జూలై 9 (ఆంధ్రజ్యోతి): గంజాయి తాగుతున్న ఇద్దరు వ్యక్తులను అరెస్టు చేసినట్లు గుంటూరు-1 ఎక్సైజ్ సీఐ లత బుధవారం తెలిపారు. అన్నమయ్యనగర్ రెండవ


నిందితులను అరెస్ట్ చేసిన వన్‌టౌన్ ఎక్సైజ్ సీఐ లత, సిబ్బంది

వీధిలో శివనాగరాజు కాలనీకి చెందిన బత్తుల గోపి, రాజీవ్ గాంధీనగర్‌కి చెందిన కుంభ కార్తీకేయ లు గంజాయి తాగుతూ ఉండగా పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద 203, 20 గ్రాముల గంజాయి స్వాధీనం చేసుని ఇద్దరిని ఎక్సైజ్ స్టేషన్‌కు తరలించారు. సీఐ లత మాట్లాడుతూ ఎవరైనా గంజాయి లేదా ఇతర మత్తు పదార్థాలు కలిగి ఉన్నా కఠిన చర్యలు తీసుకుని, కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. దాడుల్లో ఎస్ఐలు షరీఫ్, తిరుమలేశ్వరరావు సిబ్బంది కె. పూర్ణచంద్రరావు,. బసవేశ్వరరావు, వీరాంజనేయులు, గోపి, శ్రీమన్నారాయణ తదితరులు పాల్గొన్నారు.

పులిచింతల సమాచారం

అచ్చంపేట, జూలై 9 (ఆంధ్రజ్యోతి) : పులిచింతల ప్రాజెక్టులో బుధవారం 14.43 టీఎంసీల నీటి నిల్వ ఉన్నట్టు పులిచింతల ప్రాజెక్టు ఏఈ రాజు తెలిపారు. పవర్ జనరేషన్ ద్వారా 3,600 క్యూసెక్కుల నీరు, లీకుల ద్వారా నాలుగు వందల క్యూసెక్కులు, మొత్తం నాలుగు వేల క్యూసెక్కుల నీరు దిగువ కృష్ణకు విడుదల అవుతుంది.

సాగర్ ప్రాజెక్ట్ నీటి సమాచారం

మాచర్ల రూరల్, జూలై 9 (ఆంధ్రజ్యోతి): నాగార్జున సాగర్ ప్రాజెక్ట్ నీటి మట్టం బుధవారం నాటికి 536.90 అడుగులు ఉంది. ఇది 181.92 టీఎంసీలకు సమానం. ఎడమ కాలువ ద్వారా 3146 క్యూసెక్కులు, ఎస్ఎల్‌బీసీ 1500 క్యూసెక్కులు, మొత్తం ఔట్‌ఫ్లో వాటర్‌గా 4646 క్యూసెక్కుల నీరు దిగువకు విడుదల చేస్తున్నారు. కాగా శ్రీశైలం నుంచి నాగార్జున సాగర్‌కు ఇన్‌ఫ్లో వాటర్‌గా 1,17,868 క్యూసెక్కుల నీరు వచ్చి చేరుతోంది.

టీడీపీ కార్యకర్తపై గొడ్డలితో దాడి


గాయాలతో రవీంద్ర

మాచర్ల రూరల్, జూలై 9 (ఆంధ్రజ్యోతి): మండలంలోని కంభంపాడులో టీడీపీ కార్యకర్తపై వైసీపీ కార్యకర్తలు గొడ్డలితో దాడి చేసి గాయపరిచిన సంఘటన బుధవారం చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళ్తే.. కంభంపాడు గ్రామానికి చెందిన కారుమంచి రవీంద్ర పొలంలో పనులు చేస్తుండగా అదే గ్రామానికి చెందిన వైసీపీ కార్యకర్తలు పుట్ల వెంకయ్య, శివ, యర్రంకయ్య, వీర్ల సోమలింగంలు జీవాలను పొలంలో తోలారు. మా పొలంలో మేపవద్దని అలా మేపితే ఊరుకునేది లేదని రవీంద్ర వారిని అడ్డుకున్నారు. దీంతో ఆగ్రహించిన వైసీపీ కార్యకర్తలు గొడ్డలితో దాడి చేసి గాయపరిచారు. గాయపడ్డ రవీంద్రను బంధువులు వైద్యం నిమిత్తం మాచర్ల పట్టణంలోని ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. అనంతరం దాడి సంఘటనపై మాచర్ల రూరల్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు.

చెట్టుకు ఉరి వేసుకొని యువకుడు ఆత్మహత్య


వెంకటేశ్వర్లు(ఫైల్)

బొల్లాపల్లి, జూలై 9 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని మేళ్ళవాగు గ్రామానికి చెందిన గంగనబోయిన వెంకటేశ్వర్లు(37) బుధవారం తన పొలంలో చెట్టుకు ఉరి వేసుకొని చనిపోయాడు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం వెంకటేశ్వర్లు రెండు రోజుల క్రితం తన భార్య కృష్ణకుమారిని పొలంలోనే హత్య చేశాడని, ఈ నేపథ్యంలో తాను కూడా బుధవారం తన పొలంలోనే చెట్టుకు ఉరి వేసుకొని చని పోయాడని తెలిపారు. కుటుంబ మనస్పర్థల కారణంగా ఈ సంఘటనలు జరిగి నట్టు పోలీసులు తెలిపారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్ఐ ఏ బాలకృష్ణ తెలిపారు. మృతుడికి ఇద్దరు పిల్లలు ఉన్నారు. తల్లిదండ్రులు చనిపోవటంతో కుమారుడు నాగ లక్ష్మయ్య, కుమార్తె శ్రీవాణిలు రోదిస్తున్న తీరు స్థానికులను కంట తడి పెట్టించింది. శ్రీవాణి ఇంటర్ చదువుతుండగా, నాగ లక్ష్మయ్య ఇటీవల 10వ తరగతి పూర్తి చేశాడు.

రైలు నుంచి జారిపడి వ్యక్తి మృతి

నరసరావుపేట లీగల్, జూలై 9, (ఆంధ్రజ్యోతి): సాతులూరు, జొన్నలగడ్డ రైల్వే స్టేషన్ల మధ్య గుర్తుతెలియని వ్యక్తి రైలు నుంచి జారిపడి మృతి చెందాడు. మృతుడు నలుపు చొక్కా నలుపు రంగు ప్యాయింట్ ధరించి ఉన్నాడు. మృతుడి జేబులో మద్దిల రామకృష్ణ తండ్రి పేరు లక్ష్మయ్య, గోదికొమ్ము సింగవరం, విజయనగరం అనే ఆధార్ కార్డు ఉంది. మృతుని వివరాలు ఎవరికైనా తెలిస్తే నరసరావుపేట రైల్వే పోలీస్ లను సంప్రదించాలని రైల్వే ఎస్సై తెలిపారు.

అనుమానాస్పదంగా గుర్తుతెలియని వ్యక్తి మృతి

వినుకొండటౌన్, జూలై 9, (ఆంధ్రజ్యోతి): గోనుగుంట్లవారిపాలెం పంట పొలాల్లో బుధవారం గుర్తుతెలియని వ్యక్తి మృతి చెందాడని స్థానికులు పోలీసులకు తెలిపారు. ఎస్ఐ సత్యనారాయణ సిబ్బంది సంఘటనా స్థలానికి వెళ్లి పరిశీలించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం వినుకొండ ప్రభుత్వ వైద్యశాల్లో మార్చురీకి తరలించి, కేసునమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు పోలీసులు తెలిపారు.

పెనుమాక రైతులతో మంత్రి నారాయణ సమావేశం


రైతులతో మాట్లాడుతున్న మంత్రి నారాయణ

తాడేపల్లి (పెనుమాక), జూలై 9 (ఆంధ్ర జ్యోతి): పెనుమాకలో మంత్రి నారాయణ బుధవారం రాత్రి పర్యటించి రాజధానికి భూములు ఇచ్చిన రైతులతో సమావేశమయ్యారు. లాండ్ పూలింగ్ లో భూములు ఇచ్చిన రైతులకు ప్లాట్లు కేటాయింపుపై చర్చలు జరిగాయి. రెసిడెన్షియల్, కమర్షియల్ ప్లాట్ల కేటాయింపుపై రైతులు తమ అభి ప్రాయాలను మంత్రి నారాయణకు వివరించారు. జరీబు కింద ఇచ్చిన ప్లాట్లకు సంబంధించి పలు అభ్యంతరాలు వ్యక్తమయ్యాయి. సుమారు 1100 ఎకరాలు జరీబు ల్యాండ్ వుండగా పూలింగ్‌కు 850 ఎకరాలు రైతులు ఇవ్వడంతో ప్లాట్ల కేటాయింపు విషయమై చర్చకు వచ్చింది. ప్రస్తుతం దానికి సంబంధించి రెసిడెన్షియల్ ప్లాట్లు ఇచ్చి, కమర్షియల్ ప్లాట్లు తదుపరి కేటాయిస్తామని అధికారులు చెప్పగా రైతులు అలా కాకుండా రెండింటిని ఒకేసారి ఇవ్వాలని కోరారు. పలు స్థలాలకు రోడ్ల పోటు విషయాలపై చర్చించారు. రైతులు కోరిన విధంగా ప్లాట్లు కేటాయింపులు చేస్తామని ఆ విధంగానే కేటాయింపు చేయాలని అధికారులకు మంత్రి నారాయణ సూచించారు. ఈ నెల 11న ప్లాట్లు కేటాయించాల్సి ఉండగా అన్ని విషయాలు పరిగణలోకి తీసుకున్న తరువాత ప్లాట్లు కేటాయిస్తామని మంత్రి చెప్పారు.ఈ కార్యక్రమంలో సీఆర్‌డిఏ కమిషనర్ కన్నబాబు, అధికారులు, స్థానిక గ్రామ రైతులు, ఆయా పార్టీల నేతలు పాల్గొన్నారు.

జగన్ పర్యటన బల ప్రదర్శన కోసమే : ప్రత్తిపాటి

చిలకలూరిపేట, జూలై 9 (ఆంధ్రజ్యోతి): జగన్ చిత్తూరు జిల్లా పర్యటనతో రైతులకు ఒరిగిందేమి లేదని, కేవలం బలప్రదర్శన కోసం అక్కడకు వచ్చారని ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. పంట గురించి, సాగు గురించి తెలియని జగన్ పదవీకాంక్షతో ప్రభుత్వంపై బురద జల్లుతున్నాడని విమర్శించారు. రైతుల పరామర్శ పేరుతో గొప్పగా రక్తి కట్టిద్దామన్న జగన్ నాటకం అభాసుపాలైందని, రైతుల స్థానంలో కార్యకర్తల్ని ఉంచి బంగారు పాళ్యంలో వైసీపీ చేసిన విన్యాసాలను ప్రజలు ఛీ కొడుతున్నారని వివరించారు. సరైన ధరలేదని, రైతులు నష్టపోకూడదనే చంద్రబాబు మిర్చి, పొగాకు, కోకో, మామిడి ఉత్పత్తుల్ని ప్రభుత్వమే కొనేలా చేశారని తెలిపారు. ఇప్పటికే పొగాకు రైతులకు రూ.270 కోట్ల వరకు చెల్లించారని, మామిడికి ప్రభుత్వం తరపున కిలోకు రూ.4లు చెల్లిస్తున్నారని పేర్కొన్నారు.

ఎస్టీ ఉద్యోగ నియామకంలో రిజర్వేషన్లు పాటించాలి

రాష్ట్ర ఎస్టీ కమిషన్ చైర్మన్ శంకరరావు

పెదకాకాని, జులై 9(ఆంధ్రజ్యోతి): ఎస్టీల ఉద్యోగ నియామకాలలో రిజర్వేషన్లు పాటించాలని రాష్ట్ర ఎస్టీ కమిషన్ చైర్మన్ డీవీజీ శంకర్‌రావు తెలిపారు. బుధవారం ఆయన ఆచార్య నాగార్జున విశ్వ విద్యాలయంలో రాష్ట్ర ఎస్టీ కమి


ప్రసంగిస్తున్న శంకర్‌రావు

షన్ సెక్రెటరీ కే. రామశేషు, కలసి విద్యాలయ వైస్ చాన్సలర్ ఆచార్య కే గంగాధరరావు, ఫ్యాకల్టీ , టీచింగ్ , నాన్ టీచింగ్ స్టాఫ్ , స్టూడెంట్స్ , కాలర్స్‌తో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎస్టీ విద్యార్థులు, కాలర్స్ అడ్మిషన్‌లో రూల్ ఆఫ్ రిజర్వేషన్ పాటిస్తున్నారో లేదో పరిశీలించడానికి వచ్చానని తెలిపారు.

రోస్టర్ పాయింట్ రిజిస్టర్‌ను తనిఖీ చేసి ఎస్టీలు రాజ్యాంగ పరంగా వచ్చిన హక్కులను ఉపయోగించుకోవాలని, మనకు ఎదురైన సమస్యలను కమిషన్ దృష్టికి తీసుకురావాలన్నారు. నిర్దేశించిన లక్ష్యాన్ని చేరుకోవడానికి నిరంతరం కృషి చేయాలన్నారు. సమస్యలు ఏమైనా చెప్పాలని, మీ సమస్యలను కమిషన్ ప్రభుత్వంతో మాట్లాడి పరిష్కరించడానికి ప్రయత్నం చేస్తుందన్నారు. వర్సిటీలో స్కాలర్‌షిప్, హాస్టల్ ఫెసిలిటీ తదితర సమస్యలను అడిగి తెలుసుకున్నారు. సమావేశంలో ప్రొఫెసర్ రత్నశీలమణి, జి. సింహాచలం, వివిధ కళాశాలల ప్రిన్సిపల్స్ పాల్గొన్నారు.

బ్యాంకు ఖాతాలో రూ. లక్ష మాయం

గురజాలటౌన్, జూలై 9 (ఆంధ్రజ్యోతి): గురజాలకు చెందిన కొత్తపల్లి శ్రీనివాసరావుకు చెందిన బ్యాంకు ఖాతాలో రూ. లక్ష మాయమైన సంఘటన బుధవారం చోటు చేసుకుంది. మాచర్ల రోడ్డులోని స్టేట్ బ్యాంకు ఖాతాలో గత నెల 15వ తేదీన తన ఫోన్‌లో పీఎం కిసాన్ యోజన పథకం క్లిక్ చేశానని బుధవారం ఖాతాను తనిఖీ చేయగా రూ. లక్ష మాయమయ్యాయని, దీనిపై పోలీస్‌స్టేషన్లో ఫిర్యాదు చేశాడు.

నెక్ సూచించిన కోడిగుడ్ల ధర

● విజయవాడ జోన్ ప్లాస్టిక్ ట్రేలో సరఫరా చేసే ఫారం గేటు గుడ్డు ధర రూ.5.40 ● నెక్ విజయవాడ ఆఫీస్ ఫోన్: 74165 82559

బ్రాయిలర్ ధరలు

అమరావతి పౌల్ట్రీ ఫార్మర్స్ & ట్రేడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్

బ్రాయిలర్ బర్డ్ (కిలో)	104, 112, 123
చికెన్ విత్ స్కిన్(కిలో)	200.00
చికెన్ స్కిన్ లెస్(కిలో)	210.00

37,578 మిర్చి టిక్కీల విక్రయం

గుంటూరు, జూలై 9 (ఆంధ్రజ్యోతి): మిర్చియార్డుకు బుధవారం 39,011 మిర్చి టిక్కీలు విక్రయానికి రాగా ముందురోజు నిల్వ ఉన్న వాటితో కలిపి 37,578 అమ్మకం జరిగినట్లు గుంటూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ ఉన్నతశ్రేణి కార్యదర్శి ఏ చంద్రిక తెలిపారు. ఇంకా యార్డు ఆవరణలో 9,839 మిర్చి టిక్కీలు నిల్వ ఉన్నట్లు పేర్కొన్నారు. వివిధ రకాల మిరపకాయలకు ధరలు ఈ కింది విధంగా నమోదయ్యాయి.

వెరైటీ	కనిష్ఠధర	గరిష్ఠధర	వెరైటీ	కనిష్ఠధర	గరిష్ఠధర
నాన్ ఏసీ కామన్ వెరైటీ			ఆర్మూరు	9600	11000
334	9500	12700	ఏసీ కామన్ వెరైటీ		
నెంబరు. 5	10000	13200	334	9500	12600
273	----	-----	నెంబరు. 5	10000	13300
341	10000	13400	273	---	----
4884	----	---	341	10000	13500
సూపర్ 10	----	---	4884	---	----
నాన్ ఏసీ స్పెషల్ వెరైటీ			ఏసీ స్పెషల్ వెరైటీ		
తేజ	10000	13500	తేజ	10000	13400
షార్క్-1	---	---	బ్యాడిగి	10000	12500
బ్యాడిగి	10000	12600	దేవనూరు డీలక్స్	---	----
దేవనూరు డీలక్స్	10000	12400	తాలుకాయలు	4800	7000

నేడు బడి పండుగ

(5వ పేజీ తరువాయి)

పరిమితమైన ఆత్మీయ సమావేశాలు ఈ సారి ప్రైవేటు పాఠశాలలు, జూనియర్ కళాశాలలకు విస్తరించారు. మంత్రులు, ఎంపీ, ఎమ్మెల్యేల నుంచి వార్డు మెంబరు దాకా ప్రజా ప్రతినిధులు, కలెక్టర్ నుంచి అన్ని స్థాయిల ప్రభుత్వ అధికారులు ఏదో ఒక పాఠశాల నుంచి పీటీఎం 2.0 (పేరెంట్స్ టీచర్స్ మీటింగ్ 2.0) కార్యక్రమంలో పాల్గొననున్నారు. జిల్లా స్థాయి సమావేశాన్ని నరసరావుపేట మండలంలోని లింగంగుంట్ల శంకరభారతీపురం హైస్కూల్‌లో ఏర్పాటు చేశారు. సమావేశంలో కలెక్టర్ పీ అరుణ్ బాబు, పలువురు జిల్లా అధికారులు పాల్గొంటున్నారు. విద్యార్థులే స్వయంగా తయారు చేసిన ఆహ్వాన పత్రికలను అందజేసి తల్లిదండ్రులను, పూర్వ విద్యార్థులు, ప్రజా ప్రతినిధులు, అధికారులు సహా అందరూ ఆహ్వానితులను ఆహ్వానించారు. తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల సమన్వయంతో పాఠశాలలను బలోపేతం చేయడమే ప్రభుత్వం 'మెగా పీటీఎం 2.0' కార్యక్రమం ప్రధాన లక్ష్యం. నాణ్యమైన విద్య, పథకాల అమలులో పారదర్శకత, అభివృద్ధి పనుల వేగవంతంపై నిర్ణయాలు తీసుకోనున్నారు. సమావేశంలో మధ్యాహ్న భోజనం, విద్యామిత్ర కిట్లు, విద్యార్థుల హాజరు, అభ్యసన సామర్థ్యాలపై చర్చించి, వారి ప్రగతి పత్రాలను తల్లిదండ్రులకు అందజేయనున్నారు. వీటిపై చర్చించి తీర్మానాలు చేయనున్నారు. అనంతరం విద్యార్థులందరికీ సంబంధించి అన్ని వివరాలతో కూడిన ప్రోగ్రెస్ కార్డులను పంపిణీ చేస్తారు. ఈ కార్యక్రమం ఉదయం 9 గంటల నుంచి ఒంటి గంట వరకు జరగనుంది.

తల్లిదండ్రులు తమ పిల్లలు విద్యాపరంగా, ప్రవర్తనా పరంగా ఏ స్థాయిలో ఉన్నారు. సమాజ అంశాల పట్ల ఎలాంటి అవగాహన కలిగి ఉన్నారో తెలుసుకోవడానికి ఈ కార్యక్రమం ఉపయుక్తం కానున్నది. విద్యార్థుల ప్రయోజనాల కోసం, ఉపాధ్యాయులు, తల్లిదండ్రుల నుంచి ఎలాంటి సహకారం కోరుకుంటున్నారో.. అలాగే తల్లిదండ్రులు , ఉపాధ్యాయులు నుంచి ఎలాంటి సహకారం కోరుకుంటున్నారో తెలుసుకునేందుకు ఒక మంచి వేదిక పీటీఎం 2.0 కానున్నది. ప్రభుత్వ ప్రైవేట్ యాజమాన్య పాఠశాలల నుంచి 3,04,940 మంది విద్యార్థులతో భాగస్వామ్యం కానున్నారు. జిల్లాలో మొత్తం పాఠశాలలు 2038, 91 కళాశాలల్లో సమావేశాలు జరగనున్నాయి.

ప్రతి విద్యార్థి మొక్కలు నాటాలి

అమ్మ పేరుతో ఒక మొక్కను ప్రతి విద్యార్థికి అందిస్తారు. నాలుగు నుంచి పదో తరగతి వరకు చదువుతున్న విద్యార్థులందరికీ వారు నమోదు చేసుకున్న సంఖ్య ఆధారంగా కనీసం ఒకటి నుంచి రెండు మొక్కలు ఇస్తారు. వారు ఆ మొక్కలను వారి ఇంటి పరిసరాలు, పబ్లిక్ ప్రదేశంలో, పాఠశాలకు వెళ్లే మార్గంలో నాటి వాటిని రోజు సంరక్షించేటట్లు వారిని చైతన్య పరచనున్నారు. ఆ మొక్కకు సంబంధించి వారికి గ్రీన్ పాస్ పోర్టు అందజేస్తారు. అందులో ఆ మొక్క వివరాలు అదేవిధంగా మొక్క ఎదుగుదలను సంబంధించి ప్రతి మూడు నుంచి ఆరు నెలలకు ఒకసారి నమోదు చేసి గ్రీన్ పాయింట్లను నమోదు చేస్తారు.

పల్నాడు వార్తలు

మాచర్ల ◆ గురజాల ◆ సత్తెనపల్లి ◆ పెదకూరపాడు

గ్రామాల అభివృద్ధిలో ప్రతి ఒక్కరు కృషి చేయాలి

మాచవరం, జూలై 9(ఆంధ్రజ్యోతి): గ్రామాభివృద్ధిలో అధికారులు, ప్రజాప్రతినిధులతో మమేకమై పాలుపంచుకోవాలని ఎంపీడీవో విష్ణు చిరంజీవి సూచించారు. బుధవారం ఎంపీడీవో కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులకు, ఇంజనీరింగ్ అసిస్టెంట్‌లు, డిజిటల్ అసిస్టెంట్, అంగన్‌వాడీ సూపర్‌వైజర్లకు నిర్వహించిన సమావేశంలో ఎంపీడీవో మాట్లాడుతూ గ్రామాల్లో అన్ని ప్రభుత్వ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులను సమన్వయం చేసుకుంటూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రవేశపెట్టిన అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ పథకాలు ప్రజలకు అందేలా చర్యలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో ఈవో ఆర్‌డీ వెంగళరావు, అన్ని గ్రామాల పంచాయతీ కార్యదర్శులు, డిజిటల్ అసిస్టెంట్‌లు, ఇంజనీరింగ్ అసిస్టెంట్‌లు పాల్గొన్నారు.



తహసీల్దార్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహిస్తున్న ఎస్టీ కాలనీ మహిళలు

స్థలాలు కేటాయించాలంటూ ధర్నా

దాచేపల్లి, జూలై 9(ఆంధ్రజ్యోతి): గత వైసీపీ ప్రభుత్వంలో పట్టాలు ఇచ్చి స్థలాలు మాత్రం చూపలేదని.. తమకు స్థలాలు చూపాలంటూ మహిళలు దాచేపల్లి తహసీల్దార్ కార్యాలయం వద్ద ధర్నా చేశారు. బుధవారం దాచేపల్లి నగర పంచాయతీ 9, 10 వార్డుల్లో నివాసం ఉంటున్న చించెరుకుల కాలనీకి చెందిన వందమందికి పైగా మహిళలు ధర్నాలో పాల్గొన్నారు. తహసీల్దార్ శ్రీనివాస్ యాదవ్‌కు వినతిపత్రం ఇచ్చి న్యాయం చేయాలని కోరారు. ఉన్నతాధికారులకు నివేదిక అందజేస్తామని తహసీల్దార్ వివరించారు.

అభివృద్ధిని ప్రజల వద్దకు తీసుకెళ్ళాలి

● ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్

బెల్లంకొండ, జూలై 9(ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి పథకాలను ప్రజల వద్దకు తీసుకెళ్లాలని మండలస్థాయి నాయకులకు ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ సూచించారు. బుధవారం గుంటూరు కార్యాలయంలో బెల్లంకొండ మండల టీడీపీ నాయకులతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమాన్ని మండలంలోని అన్ని గ్రామాల్లో మండల నాయకులు విజయవంతం అయ్యేలా చూడాలన్నారు. సమావేశంలో బెల్లంకొండ మండల పార్టీ అధ్యక్షుడు లక్ష్మీనారాయణ, మండల కోర్ కమిటీ సభ్యులు వెన్నా సీతారామిరెడ్డి, గంగిరెడ్డిపాలెం సర్పంచ్ ఆసుల జగన్, అక్కల వెంకట రామిరెడ్డి, గుడిసె కొండయ్య, తమ్మిశెట్టి సత్యనారాయణ, రామకృష్ణ, టీడీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

వేమగిరి సమస్యలు పరిష్కరించాలి

పిడుగురాళ్ల, జూలై 9(ఆంధ్రజ్యోతి): గుత్తికొండ పంచాయతీ పరిధిలోని అటవీ ప్రాంతంలో వున్న వేమగిరిలో నాలుగు తరాలుగా నివాసముంటున్నవారికి ఇప్పటికీ సరైన వసతులు లేవని, సమస్యలు పరిష్కరించాలని కోరుతూ డీఎఫ్‌వో కృష్ణప్రియకు బుధవారం వేమగిరి వాసులు వినతిపత్రం అందజేశారు. సాగుభూమికి, ఇళ్లకు పట్టాలు ఇప్పించాలని కోరారు.

ప్రభుత్వ కళాశాల స్థలం ఆక్రమణలో లేదు...

పిడుగురాళ్ల, జూలై 9(ఆంధ్రజ్యోతి): స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలకు చెందిన స్థలం ఆక్రమణలకు గురికాలేదని తహసీల్దార్ మధుబాబు తెలిపారు. కళాశాలకు చెందిన రికార్డులన్నీ రెవెన్యూకార్యాలయంలో అందుబాటులో వున్నాయన్నారు.

ఆర్థిక సాయం

పిడుగురాళ్ల, జూలై 9 (ఆంధ్రజ్యోతి): కూటమి ప్రభుత్వం ఏర్పాటై ఏడాది అయిన సందర్భంగా పిన్నెల్లి గ్రామంలో ఇంటింటికి టీడీపీ కార్యక్రమంలో భాగంగా ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు, టీడీపీ సీనియర్ నేత నలబోతుల పెదపుల్లయ్య ఇంటికి వెళ్లాడు. పెదపుల్లయ్య అనారోగ్యంతో వుండటాన్ని చూసి యోగక్షేమాలు తెలుసుకున్న ఎమ్మెల్యే మెరుగైన వైద్యం, మందుల ఖర్చుకు సాయమందిస్తానని గత వారం మాటిచ్చాడు. యరపతినేని తనయుడు నిఖిల్, పెదపుల్లయ్యను పరామర్శించి రూ25 వేలు సాయమంచారు.

టీబీ వ్యాధిపై సర్వే

పిడుగురాళ్ల, జూలై 9 (ఆంధ్రజ్యోతి): టీబీ ముక్త్ భారత్ అభియాన్ సర్వేలో భాగంగా పిడుగురాళ్ల టీబీ యూనిట్ పరిధిలోని ఎల్‌ఐసీ కృష్ణారావు బజారు, సాయి వృద్ధాశ్రమం నందు సర్వే నిర్వహించారు. సీహెచ్ అర్జున్ కుమార్, ఏఎన్‌ఎం పి.శివపార్వతి, ఆశ కార్యకర్త ఎస్‌కే బీబీజాన్, ఆశ్రమంలో వున్న వృద్ధులకు టీబీపై అవగాహన కల్పించారు.

దాడికి ఖండన

పిడుగురాళ్ల, జూలై 9(ఆంధ్రజ్యోతి) చిత్తూరు జిల్లా ఆంధ్రజ్యోతి డిప్యూటీ చీఫ్ ఫొటోగ్రాఫర్ శివకుమార్‌పై జరిగిన దాడి హేయమని పిడుగురాళ్ల ఏపీడబ్ల్యుజే శాఖ ఖండించింది. పాత్రికేయ రంగంలో వున్నవారికి ప్రభుత్వాలు తగిన భద్రత కల్పించాలని ఏపీ ఎలక్ట్రానిక్ మీడియా రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కొత్తపల్లి రమేష్‌బాబు, ఏపీడబ్ల్యుజే జిల్లా కార్యవర్గ సభ్యుడు నరసింహారావు, పిడుగురాళ్ల శాఖ అధ్యక్షుడు పేరయ్య, కమిటీ సభ్యులు దాడిని ఖండించారు.

రైతుపై గొర్రెల కాపరి దాడి

అమరావతి, జూలై 9(ఆంధ్రజ్యోతి): మండలంలోని అత్తలూరు గ్రామంలో బలుసుపాటి హనుమంతరావు అనే రైతు కౌలుపొలంలో పత్తి విత్తనాలు నాటగా అవి మొలకెత్తాయి. అదే గ్రామానికి చెందిన గొర్రెల కాపరి తాడిబోయిన కోటయ్య తన గొర్రెలను మేతకు తోలుకుని వెళుతూ హనుమంతరావు పొలంనుంచి వెళ్లేందుకు ప్రయత్నించాడు. పొలంమీదుగా రావద్దని చెప్పడంతో కోటయ్య, హనుమంతరావుపై దాడి చేశాడు. గాయాలు కావడంతో అమరావతి పోలీసుస్టేషన్‌లో బాధితుడు ఫిర్యాదు చేయగా కేసు దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ తెలిపారు.

విత్తన దుకాణాలపై విజిలెన్స్ అధికారులు దాడులు

కారంపూడి, జూలై 9(ఆంధ్రజ్యోతి): పట్టణంలోని విత్తనాల దుకాణాలపై బుధవారం విజిలెన్స్ సీఐ శివాజీ, విజిలెన్స్ వ్యవసాయ శాఖాధికారి ఆదినారాయణలు స్థానిక ఏవో పోట్ల నరసింహారావుతో కలిసి దాడులు నిర్వహించారు. రెండు దుకాణాల్లో స్టాక్ వ్యత్యాసం ఉండడంతో రూ. 1,54,770 విలువైన మిర్చి విత్తనాల అమ్మకాలను అధికారులు నిలిపివేశారు.

భూమి ఒకరిది.. ఆన్‌లైన్‌లో వేరొకరు

● న్యాయం చేయాలంటున్న తంగెడ రైతులు

దాచేపల్లి, జూలై 9(ఆంధ్రజ్యోతి): భూమి మీద ఒకరు.. ఆన్‌లైన్ రికార్డుల్లో మరొకరి రైతులు పేర్లు నమోదు కావటంతో నిజమైన రైతులు తల్లడిల్లిపోతున్నారు. బుధవారం దాచేపల్లి మండలం తంగెడ గ్రామానికి చెందిన పదిమంది రైతులు రెండు నెలల నుంచి దాచేపల్లి తహసీల్దార్ కార్యాలయం చుట్టూ ప్రదక్షణలు చేస్తున్నారు. వారి కథనం మేరకు.. తంగెడ గ్రామానికి చెందిన గోగుల వెంకయ్య, రాజారావు, కుటుంబరావు, తిప్పరాజు, పిచ్చయ్య, కృష్ణమూర్తి, ఆంజనేయులు, దేవళ్ళ పెద వెంకటేశ్వర్లు తదితర రైతులు మాట్లాడుతూ తంగెడ గ్రామానికి చెందిన తమకు కొనుగోలు, వారసత్వం ద్వారా వచ్చిన భూమిని సాగు చేసుకుంటున్నామన్నారు. ఆ భూములపై బ్యాంకులకు రుణాల కోసం వెళితే రికార్డుల్లో మరొకరి పేరు ఉందని తెలిపారు. దీంతో వారు తమ వద్దనున్న పట్టాదారు పాసుపుస్తకాలు, భూముల రిజిస్ట్రేషన్ పత్రాలు తీసుకొని తమకు న్యాయం చేయాలని నెలలు తరబడి తహసీల్దార్ కార్యాలయం చుట్టూ తిరిగినా తమ గోడు ఆలకించేవారు లేరని రైతులు వాపోతున్నారు. ఇప్పటికైనా అధికారులు తమకు న్యాయం చేయాలని వారు కోరుతున్నారు.

కేంద్ర చట్టాలతో రైతులకు నష్టం

సత్తెనపల్లి, జూలై 9(ఆంధ్రజ్యోతి): దేశ వ్యాప్త సార్వత్రిక సమ్మెలో భాగంగా సత్తెనపల్లి పట్టణంలో సీఐటీయూ, ఏఐటీయూసీ, వివిధ ప్రజా సంఘాల ఆధ్వర్యంలో బుధవారం సమ్మెను నిర్వహించారు. సమ్మెలో గుంటూరు విజయ కుమార్, జీ మల్లేశ్వరి, ప్రసాదరరావు, ఆంజనేయులు, దుర్గారావు, కంభాల శ్రీనివాస్, నరిచేటి వేణుగోపాల్, డీఆర్ మస్తాన్‌రెడ్డి, వివిధ ప్రజా సంఘాల నేతలు పాల్గొన్నారు. సమ్మెలో భాగంగా సత్తెనపల్లి మండలం రెంటపాళ్ళ గ్రామంలో ప్రధాన రహదారిపై ప్రజాసంఘాల నాయకులు నిరసనను తెలిపారు.

● సత్తెనపల్లి రూరల్, జూలై 9 (ఆంధ్రజ్యోతి): రైతులకు నష్టంచేకూర్చేలా కేంద్ర ప్రభుత్వం చట్టాలు చేస్తుందని సీపీఎం మండల కార్యదర్శి పి. మహేష్ అన్నారు. మండలంలోని రెంటపాళ్ళలో బుధవారం రైతు, కార్మిక, ప్రజాసంఘాల ఆధ్వర్యంలో ప్రధాన రహదారిపై నిరసన తెలిపారు. కార్యక్రమంలో వ్యవసాయ కార్మికసంఘం, రైతు సంఘం, ప్రజా సంఘాల నాయకులు పాల్గొన్నారు.

లేబర్ కోడ్‌లను రద్దు చేయాలి

నకరికల్లు, జూలై 9(ఆంధ్రజ్యోతి): లేబర్ కోడ్‌లను రద్దు చేయాలని, కార్మిక, ఉద్యోగ సంఘాల సమస్యలను పరిష్కరించాలని సీపీఎం నాయకులు జి.పిచ్చారావు కోరారు. బుధవారం దేశ వ్యాప్త కార్మిక, ఉద్యోగ సంఘాల సమ్మెను నకరికల్లులో నిర్వహించారు. ఎంపీడీవో, తహసీల్దార్ కార్యాలయాల్లో ఉద్యోగులను బయటకు పంపి తాళాలు వేశారు. కార్యక్రమంలో ఈవూరి లక్ష్మారెడ్డి, చట్టు కోటేశ్వరరావు, బాణావత్ కొండా నాయక్, కోటేశ్వరరావు నాయక్, కుమారి, ఈవూరి అప్పిరెడ్డి, పలువురు సీపీఎం, వ్యవసాయ కార్మిక సంఘం, సీఐటీయూ నేతలు సమ్మెలో పాల్గొన్నారు.

● ముప్పాళ్ళ, జూలై 9(ఆంధ్రజ్యోతి): కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా రైతుసంఘాలు, కార్మిక సంఘాలు, సార్వత్రిక సమ్మె పిలుపులో భాగంగా బుధవారం తహసీల్దార్ కార్యాలయం వద్ద నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ముప్పాళ్ళ గ్రామం వరకు ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో రైతు సంఘం పల్నాడు జిల్లా అధ్యక్షుడు గుంటుపల్లి బాలకృష్ణ, కూరపాటి ప్రభాకర్, కార్మిక సంఘాల నాయకులు ఎం.వెంకటరెడ్డి, గారా జాలయ్య, నాగమల్లేశ్వరరావు, కె.సాంబశివరావు, టి.అమరలింగేశ్వరరావు, కె.నాగేశ్వరరావు, వెంకటేశ్వర్లు, వెంకటరెడ్డి, సాంబశివరావు ఉన్నారు.

● దాచేపల్లి, జూలై 9(ఆంధ్రజ్యోతి): కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కార్మికచట్టాలను అమలు చేయకుండా ఇబ్బంది పెడుతున్నాయని సీపీఐ నాయకులు ఆరోపించారు. బుధవారం దేశ వ్యాప్తంగా కార్మిక సమ్మెలో భాగంగా దాచేపల్లిలో కార్మికులు ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో సీపీఐ పల్నాడు జిల్లా సహాయ కార్యదర్శి షేక్ హుస్సేన్, ఆషా వర్కర్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి లంకా శాంతి, బుర్రి కృష్ణారెడ్డి, మందపాటి రమణారెడ్డి, కొమెర వెంకటరావు తదితరులు ఉన్నారు.

● మాచర్లటౌన్, జూలై 9(ఆంధ్రజ్యోతి): సమాన పనికి సమాన వేతనం అందించాలని, లేబర్ కోడ్స్‌ను రద్దు చేయాలని సీపీఐ ఏరియా కార్యదర్శి శ్రీనివాసరెడ్డి డిమాండ్ చేశారు. బుధవారం దేశ వ్యాప్త సమ్మెలో భాగంగా పట్టణంలో సీఐటీయూ, ఏఐటీయూసీ, సీటీయూలు సంయుక్తంగా ప్రజా సంఘాలు, కార్మిక సంఘాల నాయకులు, కార్మికులతో కలిసి పట్టణంలో ర్యాలీ జరిపారు. బస్టాండ్ సెంటర్లో మానవహారంగా ఏర్పడ్డారు. కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా నేత బండ్ల మహేష్, మున్సిపల్ కాంట్రాక్ట్ వర్కర్స్, ఆశా వర్కర్స్, కేసీపీ ఉద్యోగులు, పవర్‌గ్రిడ్ ఉద్యోగుల, భవన నిర్మాణ కార్మికులు పాల్గొన్నారు.



సత్తెనపల్లి: ఆందోళనలో పాల్గొన్న ఏఐటీయూసీ నాయకులు



మాచర్ల: మానవహారంగా ఏర్పడిన ప్రజా, కార్మిక సంఘాల నేతలు

● క్రోసూరు, జూలై 9(ఆంధ్రజ్యోతి): దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో భాగంగా బుధవారం క్రోసూరులో పలు కార్మిక సంఘాలు, అంగన్‌వాడీ సంఘాలు, వామపక్ష సంఘాలు సమ్మెలో పాల్గొన్నాయి. అంగన్ వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ ఆధ్వర్యంలో ప్రదర్శన నిర్వహించారు. అనంతరం తహసీల్దార్ నాగరాజుకు వినతి పత్రం సమర్పించారు. ప్రదర్శనలకు సీపీఎం, సీపీఐ నాయకులు హనుమంతరావు, నాగేశ్వరరావు, శివపార్వతి, జయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

● పెదకూరపాడు, జూలై 9(ఆంధ్రజ్యోతి): ఎన్‌డీఏ ప్రభుత్వం ప్రజావ్యతిరేక విధానాలను అవలంబిస్తుందని, దీనిద్వారా కార్మికులు ఇబ్బందులకు గురవుతున్నారని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కొమ్మాలపాటి శరత్‌చంద్ర జ్యోతిశ్రీ అన్నారు. పెదకూరపాడులో ఏఐటీయూసీ, సీఐటీయూ సమ్మెలో భాగంగా ర్యాలీని నిర్వహించారు. కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా కార్యదర్శి గుంటూరు మల్లేశ్వరి, సీపీఐ నాయకులు పఠాన్ నాగుల్ మీరా, నేలపాటి ఏసోబు తదితరులు పాల్గొన్నారు.



యజ్ఞశ్రీని అభినందిస్తున్న క్రీడా మంత్రి ఎం.రాంప్రసాద్‌రెడ్డి

యజ్ఞశ్రీకి క్రీడా మంత్రి సంత్కారం

రాజుపాలెం, జూలై 9(ఆంధ్రజ్యోతి): జిమ్నాస్టిక్స్ అండర్-17 విభాగంలో జాతీయస్థాయిలలో మెడల్స్ ప్రశాంసాపత్రాలు సాధించిన రెడ్డిగూడెంకి చెందిన కిష్టం యజ్ఞశ్రీని క్రీడలశాఖ మంత్రి రాంప్రసాద్‌రెడ్డి సత్కరించారు. బుధవారం సత్తెనపల్లి వచ్చిన మంత్రి రాంప్రసాద్‌రెడ్డి, యజ్ఞశ్రీని ఘనంగా సత్కరించారు.

నారుమడుల పెంపకంలో జాగ్రత్తలు పాటించాలి

● జిల్లా ఉద్యానశాఖ అధికారి

పిడుగురాళ్ల, జూలై 9(ఆంధ్రజ్యోతి): జిల్లాలో నర్సరీల ద్వారా నారుమడులు పెంపకంలో తగిన జాగ్రత్తలు పాటించాలని పల్నాడు జిల్లా ఉద్యాన శాఖ అధికారి ఐ వెంకటరావు తెలిపారు. బుధవారం మండలంలోని కామేపల్లిలో నర్సరీ నిర్వహకులకు మిరపనారు పెంపకంలో యాజమాన్య పద్ధతులపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ప్రతి నర్సరీ రిజిస్ట్రేషన్ చేయించుకోవాలన్నారు. కార్యక్రమంలో డాక్టర్ నగేష్, డిజిటల్ గ్రీన్ జిల్లా కో-ఆర్డినేటర్ మస్తాన్‌వలి, పిడుగురాళ్ల ఉద్యాన శాఖ అధికారి అంజలిబాయి, గ్రామ సహాయకులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న జిల్లా ఉద్యానశాఖ అధికారి వెంకటరావు

11న విద్యుత్ అదాలత్

సత్తెనపల్లి, జూలై 9(ఆంధ్రజ్యోతి): సెంట్రల్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కార్పోరేషన్ లిమిటెడ్ ఆధ్వర్యంలో ఈనెల 11వ తేదీ శుక్రవారం పట్టణంలోని ఎంవీఆర్ కల్యాణ మండపంలో విద్యుత్ అదాలత్ వినియోగదారుల అవగాహన సదస్సు జరుగుతుందని నరసరావుపేట ఈఈ సీహెచ్ రాంబొట్లు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. వినియోగదారులు అవకాశాన్ని వినియోగించుకోవాలన్నారు.

అనుపాలెం సొసైటీ చైర్మన్‌గా తోట

రాజుపాలెం, జూలై 9(ఆంధ్రజ్యోతి): మండలంలోని అనుపాలెం గ్రామ పీఏసీఎస్ అధ్యక్షుడిగా అంచులవారిపాలెం గ్రామానికి చెందిన తోట నరసయ్య ఎంపికయ్యారు. సొసైటీ నూతన సభ్యులుగా నానబాల నరసింహరావు, నల్లగొర్ల శివకుమారిలు ఎంపికయ్యారు. తోట నరసయ్య ప్రస్తుతం మండల జనసేన పార్టీ అధ్యక్షుడిగా కొనసాగుతున్నారు.

పంచాయతీ పురోగతి సూచికపై శిక్షణ

నకరికల్లు, జూలై 9(ఆంధ్రజ్యోతి): పంచాయతీ పురోగతి సూచిక 2.0పై బుధవారం స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో టీవోటీలు నర్ర మమత, మేకల గోపీ శిక్షణ ఇచ్చారు. కోర్సు డైరెక్టర్‌గా ఎంపీడీవో, అసిస్టెంట్ కోర్సు డైరెక్టర్‌గా ఈవోఆర్‌డీ ఏవీఎస్ ప్రసాదు వ్యవహరించారు. సమావేశంలో పీఆర్ ఏఈ సురేష్, డాక్టర్ చల్లా వెంకటేశ్వర్లు, ఐసీడీఎస్ సూపర్‌వైజర్లు జేవీ నాగమణి, రమీజూన్, పంచాయతీ కార్యదర్శులు, ఏఎన్‌ఎంలు, ఇంజనీరింగ్, డిజిటల్ అసిస్టెంట్‌లు పాల్గొన్నారు.

కుంకలగుంటలో గడ్డి వాముల దగ్ధం

నకరికల్లు, జూలై 9(ఆంధ్రజ్యోతి): మండలంలోని కుంకలగుంటలో బుధవారం 40 ఎకరాల వరి గడ్డివాములు దగ్ధమయ్యాయి. గోరంట్ల చిన నరసింహారావు, కోన నాగయ్య, చేజర్ల ఆంజనేయులు, కోన అంకారావులకు చెందిన గడ్డి వాములు దగ్ధమయ్యాయి. రూ.5లక్షలు ఆస్థి నష్టం జరిగింది.

సమస్యల పరిష్కారానికి కృషి చేస్తాం

మాచర్లటౌన్, జూలై 9(ఆంధ్రజ్యోతి): ప్రజల సమస్యల పరిష్కారానికి కృషిచేస్తామని టీడీపీ యువనేత జూలకంటి అక్కిరెడ్డి అన్నారు. బుధవారం వెల్దుర్తిలో నిర్వహించిన సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఇంటింటికి తిరిగి కరపత్రాలను అందించారు. కార్యక్రమంలో కూటమి నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

సంక్షేమం, అభివృద్ధే లక్ష్యంగా చంద్రబాబు పాలన

దుర్గి, జూలై 9(ఆంధ్రజ్యోతి): సంక్షేమం, అభివృద్ధే లక్ష్యంగా సీఎం చంద్రబాబు పాలన సాగిస్తున్నారని టీడీపీ సీనియర్ నేత, మార్కెట్‌యార్డు మాజీ చైర్మన్ యాగంటి మల్లికార్జునరావు అన్నారు. మంగళవారం రాత్రి మండలంలోని శ్యామరాజపురంలో నిర్వహించిన సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో ఆయన మాట్లాడారు.

ప్రభుత్వ ఉపాధ్యాయుల ఆవేదన

మాచర్లటౌన్, జూలై 9 (ఆంధ్రజ్యోతి): ఎన్నాళ్లు మాకీ శాపం అంటూ వెల్దుర్తి మండలంలోని ప్రభుత్వ ఉపాధ్యాయులు ఆవేదన వ్యక్తం చేశారు. బుధవారం వెల్దుర్తిలోని ఎంఈవో కార్యాలయం వద్ద వారు నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు. గత 9 ఏళ్లుగా వెల్దుర్తి మండలంలో విధులు నిర్వహిస్తున్నా బదిలీలలో పట్టణ ప్రాంతాలకు దగ్గరగా అవకాశం వచ్చినా రిలీవర్ లేరనే సాకుతో ఇక్కడే ఉంచారన్నారు. ఉన్నతాధికారులు త్వరగా రిలీవ్ చేసి నూతన పాఠశాలలకు పంపాలని వేడుకున్నారు.

చంద్రబాబుతోనే రాష్ట్రం అన్ని విధాలుగా అభివృద్ధి

అమరావతి, జూలై 9(ఆంధ్రజ్యోతి) కూటమి ప్రభుత్వం నిర్వహిస్తున్న సుపరిపాలనకు తొలిఅడుగు కార్యక్రమం బుధవారం మండలంలోని ఎనికపాడు గ్రామంలో జరిగింది. కార్యక్రమంలో ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ ముఖ్యఅతిధిగా పాల్గొని ఇంటింటికి తిరిగి ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలు అందుతున్నాయో.. లేదా.. అడిగి తెలుసుకున్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ కార్యక్రమాలు మంజూరు చేస్తామన్నారు. కార్యక్రమంలో స్థానిక టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

● పెదకూరపాడు, జూలై 9(ఆంధ్రజ్యోతి): సీఎం చంద్రబాబు పాలనలోనే రాష్ట్రం అన్ని విధాలా అభివృద్ధి చెందుతుందని టీడీపీ మండల అధ్యక్షుడు ఏటుకూరి బ్రహ్మయ్య అన్నారు. పెదకూరపాడులో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా ఇంటింటికి వెళ్ళి కరపత్రాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో టీడీపీ మండల నాయకులు అర్తిమళ్ళ రమేష్, వడ్లమూడి అప్పారావు, బెల్లంకొండ రామగోపాలరావు, గల్లా బాబూరావు, షేక్ మిలటరీ మౌలాలి, గంగినేని లీలావతి, షేక్ ముంతాజ్, సరిపూడి కృష్ణ కుమారి పాల్గొన్నారు.



పెదకూరపాడులో కరపత్రాలను పంపిణీ చేస్తున్న టీడీపీ నాయకులు

గ్రామాలు పరిశుభ్రంగా ఉండాలి

● డీపీవో నాగేశ్వరరావు నాయక్

రాజుపాలెం, జూలై 9(ఆంధ్రజ్యోతి): గ్రామాలను పరిశుభ్రంగా ఉంచే బాధ్యత పంచాయతీ కార్యదర్శులదేనని డీపీవో నాగేశ్వరరావు నాయక్ తెలిపారు. బుధవారం మండలంలోని గణపవరం గ్రామాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా డీపీవో ఇంటింటికి తిరిగి ప్రజలతో మాట్లాడారు. ప్రతిరోజు గ్రీన్ అంబాజిటర్లుకు వ్యర్థాలు అందజేయాలన్నారు. గ్రామాలు పరిశుభ్రంగా ఉండాలంటే ప్రజల సహకారం ఎంతో అవసరమన్నారు. అనంతరం డంపింగ్ యార్డును పరిశీలించి తడిచెత్త, పొడిచెత్తను వేరు చేయాలని సూచించారు.



గణపవరంలో ప్రజలతో మాట్లాడుతున్న డీపీవో నాగేశ్వరరావు నాయక్

విద్యార్థులకు రుచికరమైన భోజనాన్ని అందించాలి

● రాష్ట్ర ఫుడ్ కమిషనర్ డైరెక్టర్ గంజిమాల దేవి

క్రోసూరు, సత్తెనపల్లి, ముప్పాళ్ల, అచ్చంపేట, జూలై 9(ఆంధ్రజ్యోతి): విద్యార్థులకు నాణ్యమైన, రుచికరమైన భోజనాన్ని అందించాలని రాష్ట్ర ఫుడ్ కమిషనర్ డైరెక్టర్ గంజిమాల దేవి సూచించారు. బుధవారం మండలంలోని ఊటుకూరు జడ్పీ హైస్కూల్, రెండు మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలను ఆమె సందర్శించారు. ఈ సందర్భంగా మధ్యాహ్న భోజన పథకం అమలుతీరును తనిఖీ చేశారు. భోజనాన్ని రుచి చూసి నాణ్యతా ప్రమాణాలను తెలుసుకున్నారు. మెను ప్రకారం భోజనం అందిస్తున్నారా? లేదా? అని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. ఎండీఎంకు సంబంధించిన స్టాక్‌రూంను, రిజిస్టర్‌ను పరిశీలించారు. ఆమె వెంట ఎంఈవో ఏకుల ప్రసాదరావు, ఎంఈవో-2 జీ గణేష్, హెచ్‌ఎంలు యోగేశ్వరరావు, పోతయ్య, రాఘవ పాల్గొన్నారు. సత్తెనపల్లిలోని 6వ నెంబరు రేషన్ షాపును తనిఖీ చేశారు. స్టాక్ వివరాలను, రికార్డులను పరిశీలించారు. సివిల్ సప్లయ్ గోదాములో తనిఖీలు చేశారు. రేషన్‌బస్తాలను తూకం వేయించి పరిశీలించారు. పంచదార, కందిపప్పు, పామాయిల్ ప్యాకెట్లపై తేదీలను ఆమె పరిశీలించారు. పల్నాడు జిల్లా సివిల్ సప్లయ్ డీఎం నారదముని, డీఎస్‌వో డీవీ ప్రసాదు, తూనికల, కొలతల శాఖ అధికారి సైదా, ఐసీడీఎస్ అధికారి అరుణ ఉన్నారు. ముప్పాళ్ళ మండలంలోని మాదలలో జ్యోతిబాపూలే బాలికల గురుకుల పాఠశాలను ఆమె సందర్శించారు. అనంతరం మాదల జడ్పీ హైస్కూల్లో మధ్యాహ్న భోజనపథకాన్ని పరిశీలించారు. మెనూ ప్రకారం విద్యార్థులకు భోజనం అందించాలని సూచించారు. అనంతరం పీహెచ్‌సీని సందర్శించారు. ఆమె వెంట వివిధ శాఖల అధికారులు ఉన్నారు. అచ్చంపేటలోని పలు పాఠశాలలను ఆమె పరిశీలించారు. ఈమె వెంట జీసీడీవో రేవతి, ఎంఈవో ప్రసాదరావు, కేజీబీవీ ఎస్‌వో జోత్స్న దీప్తి, రెసిడెన్షియల్ పాఠశాల ప్రిన్సిపల్ టీ అరుణకుమార్, ఏలూరి జ్యోతి ఉన్నారు.



క్రోసూరు: ఊటుకూరు హైస్కూల్‌లో భోజనాన్ని పరిశీలిస్తున్న ఫుడ్ కమిషన్ డైరెక్టర్ దేవి

గాయపడిన వ్యక్తి మృతి

రెంటచింతల, జూలై 9(ఆంధ్రజ్యోతి): పరాశక్తి సిమెంట్‌ఫ్యాక్టరీలో కాంట్రాక్ట్ కార్మికుడు ఉప్పుతోళ్ల మల్లయ్య గత నెల 29న కర్మాగారంలో గాయపడి చికిత్సపొందుతూ మంగళవారం రాత్రి గుంటూరులో మృతి చెందాడు. ఎస్‌ఐ నాగార్జున కథనం మేరకు.. మల్లయ్యకు ప్రమాదంలో గాయపడి చికిత్స పొందుతూ మృతిచెందాడు. భార్య లక్ష్మమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌ఐ పేర్కొన్నారు. ఫ్యాక్టరీలో విధినిర్వహణలో మృతి చెందిన మల్లయ్య కుటుంబీకులకు నష్టపరిహారం చెల్లించాలని కోరుతూ బంధువులు ఫ్యాక్టరీ మెయిన్ గేట్ ముందు మృతదేహంతో ధర్నా చేశారు.

సంక్షిప్తం...

● అమరావతి: అమరావతిలోని సామాజిక ఆరోగ్య కేంద్రంలో గర్భిణులకు పౌష్టిక ఆహారాన్ని జనచైతన్యసమితి ఆధ్వర్యంలో పెదకూరపాడుకు చెందిన కాకతీయ విద్యాసంస్థల సహకారంతో ఎంపీపీ ఎం హనుమంతరావు అందజేశారు.

● బెల్లంకొండ: మండలంలోని చంద్రాజుపాలెం పీహెచ్‌సీలో ప్రధానమంత్రి సురక్షిత మాతృత్వ అభియాన్ కార్యక్రమాన్ని ఏర్పాటుచేశారు. పీహెచ్‌సీ డాక్టర్ దీపిక వైద్యపరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు.

● బెల్లంకొండలో ఇంటింటి కుళాయిల ఏర్పాటుపనులు ప్రారంభించారు. టీడీపీ రాష్ట్ర ప్రధానకార్యదర్శి పీఎస్‌కే మస్తాన్‌షరీఫ్ ఆధ్వర్యంలో పనులను ప్రారంభించారు.

● విద్యార్థులు పొగాకు, మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని ఎస్‌ఐ ప్రవీణ్‌కుమార్ పేర్కొన్నారు. బుధవారం బెల్లంకొండ దుకాణాల్లో తనిఖీలు చేపట్టారు. అనంతరం బెల్లంకొండ జూనియర్ కళాశాలలో, జెడ్పీ పాఠశాలలో విద్యార్థులతో చర్చించారు.

● క్రోసూరు: క్రోసూరు పీఏసీఎస్ పర్సన్‌ఇన్‌చార్జ్‌గా కడియం శివ నాగేశ్వరరావు నియమితులయ్యారుయాయన జనసేన మండల అధ్యక్షుడిగా ఉన్నారు.

● అమరావతి: బాలచాముండికా సమేత అమరేశ్వరస్వామి ఆలయంలో బుధవారం జరిగిన హుండీల లెక్కింపులో స్వామివారికి రూ27,09,095 ఆదాయం లభించినట్లు ఆలయ సహాయ కమిషనర్ రేఖ తెలిపారు. హుండీల ద్వారా రూ26,32,499, అన్నదాన హుండీలో రూ76,596 లభించినట్లు తెలిపారు.

● పాఠశాల, దేవాలయాలకు సమీపంలో 100 మీటర్ల లోపు పొగాకు, గంజాయి, మాదక ద్రవ్యాలు అమ్మడం నిసేధమని సీఐ అచ్చియ్య తెలిపారు.

● పెదకూరపాడు: పరసతాళ్ళూరు పీఏసీఎస్ చైర్‌పర్సన్‌గా ఏటుకూరి రత్నకుమార్‌ను ప్రభుత్వం నియమిస్తూ ఉత్తర్వులను జారీ చేసింది. రత్నకుమార్ బుధవారం ఎమ్మెల్యే ప్రవీణ్‌ను గుంటూరులో కలసి కృతజ్ఞతలు తెలిపారు.

● పెదకూరపాడులోని సామాజిక ఆరోగ్య కేంద్రంలో మాగులూరి ఫౌండేషన్ ఆధ్వర్యంలో బుధవారం గర్భిణీ స్త్రీలకు పౌష్టికాహారాన్ని పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల టీడీపీ అధ్యక్షులు ఏటుకూరి బ్రహ్మయ్య, మాజీ ఎంపీపీ గల్లా బాబూరావు, షేక్ ముంతాజ్, మాగులూరి ఫౌండేషన్ ప్రతినిధులు మాగులూరి కృష్ణారావు, కుంచనపల్లి కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

● అచ్చంపేట: మండలంలోని మాదిపాడు వద్ద కృష్ణానదిలో గుర్తు తెలియని వ్యక్తి(50) మృతదేహాన్ని వెలికితీసినట్టు సీఐ పీ శ్రీనివాసరావు బుధవారం తెలిపారు. ఆచూకీ తెలిసినవారు అచ్చంపేట పోలీసులకు తెలపాలని కోరారు.

● అచ్చంపేటలోని పీఏసీఎస్ అధ్యక్షుడిగా కొప్పురావూరి కోటేశ్వరరావు నియమితులయ్యారు. సభ్యులను కూడా నియమించారు. వీరిని బుధవారం ఎమ్మెల్యే ప్రవీణ్‌ను ఘనంగా సన్మానించారు.

● అచ్చంపేటలో సీఐటీయూ ఆధ్వర్యంలో ధర్నా.. ర్యాలీ నిర్వహించినట్టు సీఐటీయూ గౌరవ అధ్యక్షుడు సీ హనుమంతరావు తెలిపారు.

● కారంపూడి: సీపీఐ, ఏఐటీయూసీ, సీపీఐఎంఎల్, ఏఐఎఫ్‌టీయూ, సీఐటీయూ ఆధ్వర్యాన కారంపూడిలో బుధవారం సార్వత్రిక సమ్మెను నిర్వహించారు. కార్యక్రమంలో సీపీఐ మండల కార్యదర్శి షేక్ సైదా, సీపీఐఎంఎల్ నాయకురాలు జక్కంపూడి పద్మ, సీపీఐ పట్టణ కార్యదర్శి నూరె హనుమంతురావు, గాలం శ్రీనివాసరావు, నూనె వెంకటేశ్వర్లు, రామ్మూర్తి నరసమ్మ పాల్గొన్నారు.

● దుర్గి: స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం పంచాయతీ పురోగతి సూచికపై శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. సమావేశంలో మండలంలోని అధికారులు, సచివాలయం సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులు, ఏఎన్‌ఎంలు పాల్గొన్నారు.

● మాచర్ల రూరల్: ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ గురుకుల బాలికల పాఠశాల ప్రిన్సిపాల్ మేరి మంజుల అన్నారు. బుధవారం పాఠశాలలో టీడీపీ, జనసేన నేతలతో కలిసి మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తెలుగు యువత జిల్లా కార్యదర్శి రామిశెట్టి సైదారావు, జనసేన మండల అధ్యక్షుడు సాంబశివరావు, సుధాకరరెడ్డి, ఘంటా ధనుంజయరావు, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

● రెంటచింతల: రెంటచింతలలోని శ్రీరుక్మిణి సత్యభామ సమేత శ్రీవేణుగోపాలస్వామి ఆలయ ఉత్సవ కమిటీ చైర్మన్‌గా కట్టెబోయిన సైదులు యాదవ్‌ను నియమిస్తూ ఎమ్మెల్యే బ్రహ్మానందరెడ్డి బుధవారం ఉత్తర్వులు జారీ చేశారు.

● మండలంలోని రైతులు ఖరీఫ్ పంటలకు బీమా ప్రీమియం చెల్లించాలని ఏవో కట్టా లక్ష్మారెడ్డి కోరారు. జెట్టిపాలెం, మల్లవరం గ్రామాల్లో పొలం పిలుస్తోంది కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. కార్యక్రమంలో బీమాకంపెనీ కోఆర్డినేటర్ బి.కిరణ్‌కుమార్, ఏసోబు, ఎంపీఈవో రాంబాబునాయక్ పాల్గొన్నారు.

● కార్మికుల దేశ వ్యాప్తసమ్మెలో భాగంగా రెంటచింతలలో గ్రామ సేవకులు, అంగన్వాడీ, ఆశా వర్కర్లు మాచర్ల గుంటూరు ప్రధాన రహదారిపై మానవహారంగా ఏర్పడి నిరసన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో సీఐటీయు మండల కార్యదర్శి టి.నాగేశ్వరరావు, బి.మరియదాసు, టి.ఎలీషా తదితరులు పాల్గొన్నారు.

● మాచర్ల రూరల్: అన్నదాత సుఖీభవ పథకం లబ్ధిదారుల జాబితాలను మండలంలోని రైతుసేవా కేంద్రాల్లో బుధవారం ఏవో పాపకుమారి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జాబితాలో పేర్లు లేని రైతులు వ్యవసాయ సహాయకులను సంప్రదించి అన్నదాత సుఖీభవ గ్రీవెన్స్ పోర్టల్‌లో ఈనెల 13వ తేదీలోపు ఫిర్యాదు నమోదు చేసుకోవచ్చన్నారు.

● కారంపూడి: పంచాయతీ పురోగతి సూచిక 2.0పై మండల స్థాయి అధికారులు, పంచాయతీ కార్యదర్శులు, డిజిటల్, ఇంజనీరింగ్ అసిస్టెంట్లకు, ఏఎన్‌ఎంలకు స్థానిక మండల పరిషత్ కార్యాలయం వద్ద బుధవారం శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీడీవో గంటా శ్రీనివాసరెడ్డి, తహసీల్దార్ శ్రీనివాస్‌నాయక్ తదితరులు పాల్గొన్నారు.

● మండలలోని ఒప్పిచర్ల గ్రామానికి చెందిన టీడీపీ కార్యకర్త షేక్ సయ్యద్ మస్తాన్ గుండెపోటుతో మృతిచెందారు. టీడీపీ నేతలు బుధవారం మస్తాన్ గృహానికి చేరుకొని భౌతికకాయం వద్ద నివాళులర్పించారు. మాచర్ల ఎమ్మెల్యే బ్రహ్మానందరెడ్డి ఆదేశాల మేరకు మృతుని కుటుంబానికి రూ.25వేల ఆర్థికసాయం అందించారు. ఆయా కార్యక్రమాల్లో టీడీపీ నేతలు పి.పుల్లయ్య, జి.సురేష్‌యాదవ్, ఎం.సత్యనారాయణ, కె.అప్పారావు, సీహెచ్ శ్రీనివాసరావు, పి.లక్ష్మయ్య, కె.బాలకృష్ణ, టి.మస్తాన్ జాని, బాలునాయక్, ఎస్.రామకృష్ణ, నాగులునాయక్, నీళ్లంజయ్య, వి.వెంకటేశ్వర్లు, పంగులూరి అంజయ్య, బి.శేషగిరి, కె.ప్రభాకర్ పాల్గొన్నారు.

● స్థానిక ప్రభుత్వ వైద్యశాలలో బుధవారం పీఎంఎస్‌ఎంఏ కార్యక్రమానికి వచ్చిన గర్భిణీలకు, ఆశా వర్కర్లు, రోగులు, ఏఎన్‌ఎంలు, ఎంఎల్‌హెచ్‌పీఎస్‌లు, సిబ్బంది 200 మందికి అన్నప్రసాదం పంపిణీ చేశారు. వెలుగూరి శేషారావు, భారతి దంపతులు, సముద్రాల ప్రకాష్, రేణుక దంపతులు, గందం మెహర్ కుమార్, మేనక దంపతులు, వి.అశోక్‌కుమార్, శ్వేత దంపతులు ఈ కార్యక్రమం నిర్వహించారు.

సిగరెట్లు, గుట్కా అమ్మకాలు దూరంగా ఉండాలి

గురజాలటౌన్, జూలై 9 (ఆంధ్రజ్యోతి): సిగరెట్లు, గుట్కా అమ్మకాలు పాఠశాలలు, దేవాలయాలకు దూరంగా ఉండాలని గురజాల డీఎస్పీ జగదీష్ అన్నారు. బుధవారం పట్టణంలోని ప్రభుత్వ కళాశాల, బ్రహ్మనాయుడు సెంటర్‌లో దుకాణాలపై దాడులు జరిపి వాటిని స్వాధీనం చేసుకొని కేసులు నమోదు చేసి జరిమానా విధించారు. దాడుల్లో సీఐ ఆవుల భాస్కర్, ఎస్‌ఐ అనంతలక్ష్మి పాల్గొన్నారు.

సత్తెనపల్లి ఏరియా వైద్యశాలలో శస్త్ర చికిత్సలు ఎక్కువ

అప్రమత్తం చేసిన కుటుంబ ఆరోగ్య సర్వే



అమ్మకు ఆపద

సత్తెనపల్లి, జూలై 9 (ఆంధ్రజ్యోతి) : దేశంలోనే అత్యధిక సిజేరియన్‌లు మన రాష్ట్రంలో జరుగుతున్నాయి. సిజేరియన్లు 42.2 శాతంగా ఉన్నట్టు జాతీయ కుటుంబ ఆరోగ్య సర్వే గణాంకాలు చెపుతున్నాయి. ఈ తీవ్రతను తగ్గించేలా సహజ ప్రసవాలను ప్రోత్సహించాలని వైద్య ఆరోగ్యశాఖ రాష్ట్ర ఉన్నతాధికారులు వైద్యులకు సూచిస్తున్నారు. సత్తెనపల్లి, ముప్పాళ్ళ, రాజుపాలెం, బెల్లంకొండ, అచ్చంపేట, క్రోసూరు మండలాల నుంచి నిత్యం గర్భిణీలు సత్తెనపల్లి ఏరియా వైద్యశాలకు వచ్చి చికిత్సలు పొందుతుంటారు. నెలకు 120కి పైగా ప్రసవాలు ఆస్పత్రిలో జరుగుతున్నాయి. వైద్య ఆరోగ్యశాఖ నిబంధనల ప్రకారం ఆ ప్రసవాలలో సీజేరియన్‌ల శాతం 25కు మించ కూడదు. క్షేత్రస్థాయిలో పరిశీలిస్తే 50 వరకు సిజేరియన్‌లు ఉంటున్నాయి. సత్తెనపల్లి ఏరియా వైద్యశాలలో జనవరి నెలలో 52 సాధారణ ప్రసవాలు, 57 సిజేరియన్‌లు జరిగాయి. ఫిబ్రవరిలో 42 సాధారణ ప్రసవాలు, 51 సిజేరియన్‌లు జరిగాయి. మార్చిలో 57 సాధారణ ప్రసవాలు, 44 సిజేరియన్‌లు జరిగాయి. ఏప్రిల్‌లో 49 సాధారణ ప్రసవాలు, 45 సిజేరియన్‌లు జరిగాయి. మే నెలలో 56 సాధారణ, 49 సిజేరియన్‌లు జరిగాయి. జూన్‌లో నేటి వరకు 71 సాధారణ ప్రసవాలు, 41 సిజేరియన్ జరిగాయి. దీనిని బట్టి పరిస్థితిని అర్థం చేసుకోవచ్చు. ఆరు నెలల్లోనే ఇక్కడ మొత్తం కాన్పుల్లో 50 శాతం వరకు సిజేరియన్‌లు జరిగినట్టు తెలుస్తుంది.

తీవ్ర ప్రభావం

సిజేరియన్ కాన్పు తల్లీ బిడ్డలకు తీవ్ర ప్రభావం చూపుతుంది. శిశువు జన్మించిన గంటలోపే తల్లి ముర్రు పాలు తాగించాలని వైద్యులు చెపుతుంటారు. సిజేరియన్ చేసిన తల్లి స్పృహలోకి రావాలంటే సుమారు ఐదు గంటల సమయం పడుతున్న తరుణంలో ఇది సాధ్యం కాదు. ఇతర ఇబ్బందులు తలెత్తుతుంటాయి. బిడ్డను త్వరిత గతిన అన్నీ తానై తల్లి తేలికగా చూసుకోవాలంటే సాధారణ ప్రసవంతోనే సాధ్యమవుతుంది. గర్భిణీలకు చెందిన కుటుంబ సభ్యులు ఈ విషయాన్ని గమనించాల్సి ఉంది. ఆయా మండల్లోని ఏఎన్‌ఎంలు, ఆశావర్కర్‌లు సాధారణ ప్రసవాలపై గర్భిణీలకు అవగాహన కల్పిస్తూ ఆరోగ్య అంశాల గురించి పూర్తిస్థాయిలో వివరించాల్సిన అవసరం ఉంది. ఇకనైనా సంబంధిత వైద్య ఆరోగ్య శాఖ సిబ్బంది సాధారణ ప్రసవాలపై దృష్టి సారించాల్సిన అవసరం ఉంది.

తప్పనిసరి పరిస్థితుల్లోనే...

తప్పనిసరి పరిస్థితుల్లోనే ఏరియా వైద్యశాలకు వచ్చే గర్భిణీలకు సిజేరియన్‌లు చేయాల్సి వస్తుందని ఏరియా వైద్యశాల సూపరింటెండెంట్ డాక్టర్ లక్ష్మణరావు తెలిపారు. సాధారణ ప్రసవాలను కూడా ఎక్కువగా ప్రోత్సహిస్తున్నామన్నారు.

-డాక్టర్ లక్ష్మణరావు, ఏరియా వైద్యశాల సూపరింటెండెంట్

సీటీ శాఖలో జోనల్ ఆర్వోకు గ్రీన్ సిగ్నల్



వాణిజ్య పన్నులశాఖ కార్యాలయం

- మంత్రి పయ్యావుల సూత్రప్రాయ అంగీకారం
- వైసీపీ హయాంలో అడ్డగోలు సంస్కరణలు
- నూతన ఆర్‌వోతో మేలంటోన్న ఉద్యోగులు

గుంటూరు, జూలై 9(ఆంధ్రజ్యోతి): వాణిజ్యపన్నులశాఖలో జోన్-3లో కొత్తగా రీజనల్ కార్యాలయం ఏర్పాటుకు సన్నాహాలు జరుగుతోన్నాయి. ఇటీవల కలిసిన ఉద్యోగ సంఘాల నాయకులతో ఆ శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ నూతన ఆర్‌వో ఏర్పాటుకు సూత్రప్రాయంగా అంగీకారం తెలిపినట్లు సమాచారం. దీంతో ఆ శాఖ ఉద్యోగుల్లో హర్షం వ్యక్తమవుతోంది. వైసీపీ ప్రభుత్వ హయాంలో సంస్కరణల పేరుతో అడ్డగోలుగా రీజనల్ కార్యాలయాలను ఏర్పాటు చేసి ఉద్యోగులను సొంత డివిజన్‌లకు దూరంగా బదిలీ చేయటంపై ఉద్యోగుల్లో తీవ్ర నిరసన వ్యక్తమవుతోంది. సంస్కరణల పేరుతో రాష్ట్రంలో తిరుపతి, విజయవాడ, విశాఖపట్నం ప్రాంతాల్లో రీజనల్ కార్యాలయాల(ఆర్‌వో)ను ఏర్పాటు చేశారు. ఆయా నూతన ఆర్‌వోలకు రాష్టంలోని వేర్వేరు డివిజన్‌ల నుంచి ఉద్యోగులను బదిలీపై సుదూర ప్రాంతాలకు కేటాయించారు. దాంతో గుంటూరు నుంచి తిరుపతి, కడప, విశాఖపట్నం వంటి ప్రాంతాలకు కూడా వెళ్ళిన ఉద్యోగులున్నారు. రాష్ట్రంలో నాలుగు జోన్‌లు ఉండగా మూడు రీజనల్ కార్యాలయాలను మాత్రమే ఏర్పాటు చేయటంతో అసలు సమస్య వచ్చిందని ఉద్యోగులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. విజయవాడలో ఆర్‌వో పరిధిలోకి ఉమ్మడి తూర్పు, పశ్చిమ గోదావరి జిల్లాలతో పాటు కృష్ణా, గుంటూరు, ప్రకాశం జిల్లాలు వస్తాయి. తాజాగా జోన్ 3లో కూడా కొత్తగా రీజనల్ కార్యాలయం ఏర్పాటు చేస్తే నాలుగు జోన్‌లకు నాలుగు రీజనల్ కార్యాలయాలు ఏర్పాటు చేసి సమతుల్యత పాటించినట్లవుతుందని ఉద్యోగ సంఘాల నాయకులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. కాగా ఇటీవల పలు సమస్యలపై ఉద్యోగ సంఘాల నాయకులు మంత్రి పయ్యావుల కేశవ్‌తో భేటీ సందర్భంలో నూతన ఆర్‌వో ఏర్పాటుకు ఆయన అంగీకారం తెలపటంలో వారంతా హర్షం వ్యక్తం చేశారు. అయితే నూతన ఆర్‌వో ఎక్కడ ఏర్పాటు చేస్తారో త్వరలో వెల్లడించనున్నట్లు చెబుతున్నారు.

నూతన ఆర్‌వోతో సొంత డివిజన్‌లకు ఛాన్స్

నూతన రీజనల్ కార్యాలయం ఏర్పాటు చేయనుండటంపై ఉద్యోగుల్లో హర్షం వ్యక్తమవుతోంది. జోన్‌ల వారీగా ఆర్‌వో ఏర్పాటు చేయటంతో సమతుల్యత పాటించినట్లవుతుందన్న అభిప్రాయం వ్యక్తమవుతోంది. దాంతో ఆర్‌వో ఏర్పాటుతో కొత్తగా అధికారులతో పాటు 25 ఏసీటీవో పోస్టులు, పది డీసీటీవో, కింది స్థాయి సిబ్బంది అవసరమని, ఫలితంగా దూర ప్రాంతాలకు వెళ్ళిన ఉద్యోగులు సొంత డివిజన్‌లకు వచ్చే అవకాశం ఉంటుందని ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. నూతన ఆర్‌వోతో అదనపు రెవెన్యూ కూడా కలిసి వస్తుందని చెబుతున్నారు. నిరంతర తనిఖీలతో పాటు ఆడిట్‌లతో ప్రభుత్వానికి అదనపు ఆదాయం కూడా సమకూరే ఛాన్స్ ఉందని తెలిపారు.

నేటి నుంచి ఏఎన్యూ దూరవిద్య పరీక్షలు

రాష్ట్ర వ్యాప్తంగా 114 పరీక్ష కేంద్రాలు ఏర్పాటు

పెదకాకాని, జూలై 9(ఆంధ్రజ్యోతి): గుంటూరు సమీపంలోని ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయంలోని దూరవిద్యా కేంద్రం నిర్వహిస్తున్న పీజీ, యూజీ, డిప్లమా, సర్టిఫికెట్ ప్రోగ్రాం పరీక్షలు గురువారం నుంచి ప్రారంభమవుతాయని దూర విద్యా కేంద్రం డైరెక్టర్ ఆచార్య వంకాయలపాటి వెంకటేశ్వర్లు, దూర విద్యా పరీక్షల కోఆర్డినేటర్ ఆచార్య దిట్టకవి రామచంద్రన్ తెలిపారు. పరీక్షలు ఆగస్టు ఏడో తేదీ వరకు కొనసాగుతాయన్నారు. సెమిస్టర్ విధానంతో పాటు, వార్షిక, సప్లిమెంటరీ పరీక్షలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రతిరోజు ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 12:00 వరకు, మధ్యాహ్నం 2 నుంచి సాయంత్రం 5 గంటల వరకు 2 సెషన్లలో పరీక్షలు ఉంటాయన్నారు. పరీక్షల నిర్వహణకు రాష్ట్రవ్యాప్తంగా 114 కేంద్రాలు ఏర్పాటు చేశామన్నారు. పరీక్షల నిర్వహణలో అలసత్వం ప్రదర్శించినా, వర్సిటీ నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించినా చర్యలు ఉంటాయని హెచ్చరించారు. సజావుగా పరీక్షల నిర్వహణకు ప్రత్యేక పరిశీలకులను నియమించినట్లు చెప్పారు. పరీక్ష కేంద్రాలలో పరిస్థితులకు అనుగుణంగా ప్రత్యేక స్క్వాడ్ బృందాలను సిద్ధం చేసినట్లు తెలిపారు.

బస్సుల కండీషన్‌లో నిర్లక్ష్యం వద్దు

- మహిళలకు ఉచిత ప్రయాణం సమర్ధవంతంగా నిర్వహించేందుకు సిద్ధంగా ఉండాలి
- ఆర్టీసీ ఈడీ నాగేంద్రప్రసాద్

గుంటూరు, జూలై 9(ఆంధ్రజ్యోతి): ప్రయాణికులకు సౌకర్యవంతంగా ఉండేలా బస్సులను కండీషన్‌లో ఉంచుకోవాలని, ఇందులో ఎటువంటి నిర్లక్ష్యం చేయవద్దని నెల్లూరు జోన్ ఎగ్జిక్యూటివ్ డైరక్టర్ జీ నాగేంద్రప్రసాద్ సూచించారు. ఎన్‌టీఆర్ బస్టాండ్‌లోని తిక్కన సమావేశమందిరంలో జోనల్ స్థాయి సమావేశం బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఈడీ నాగేంద్రప్రసాద్ మాట్లాడుతూ ఆక్యుపెన్సీని పెంచేలా అధికారులు దృష్టి సారించాలన్నారు. అనవసర ఖర్చుల భారాన్ని తగ్గించుకోవాలని సూచించారు. డిపోల వారీగా సమీక్షించిన ఆయన త్వరలో మహిళలకు ఆర్టీసీ ఉచిత ప్రయాణంపై అధికారులు సన్నద్ధంగా ఉండాలని సూచించారు. బస్టాండ్‌లలో కూడా ప్రయాణికులకు సౌకర్యాలు కల్పించాలని కోరారు. తాగునీరు, బల్లలు, ఫ్యాన్‌లు, మరుగుదొడ్లు వంటి మౌలిక సదుపాయాల కల్పనలో నిర్లక్ష్యం చేయవద్దన్నారు. అలానే కమర్షియల్ రెవెన్యూ పెంచేందుకు ప్రత్యేక దృష్టి సారించాలని కోరారు. కార్యక్రమంలో డీపీటీవోలు సీహెచ్ విమల (గుంటూరు), సామ్రాజ్యం (బాపట్ల), జోన్ డిప్యూటీ సీటీఎం రవికాంత్, డిపో మేనేజర్లు ఇతర అధికారులున్నారు.

ఇసుక క్వారీలకు.. సింగిల్ టెండర్

అన్ని అనుమతుల బాధ్యత ఏపీసీఆర్‌డీఏదే

ఇసుక కమిటీ ద్వారా ఏజెన్సీకి నగదు చెల్లింపు

గుంటూరు, జూలై 9 (ఆంధ్రజ్యోతి): కృష్ణానది పరివాహక ప్రాంతంలో ఇసుక క్వారీల్లో ఇసుక తొలగింపునకు ఏ జిల్లాకు ఆ జిల్లా కాకుండా సింగిల్ టెండర్ నిర్వహించి ఏజెన్సీని ఎంపిక చేయాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అధ్యక్షతన బుధవారం జరిగిన రాష్ట్ర మంత్రివర్గ సమావేశంలో ఈ నిర్ణయాన్ని తీసుకున్నారు. ఇసుక తొలగింపు కోసం రూ. 286.20 కోట్లకు పరిపాలన అనుమతికి కేబినెట్ ఆమోదం తెలిపింది. టెండర్ ప్రక్రియని పర్యవేక్షించేందుకు ఒక కమిటీని నియమిస్తుంది. కృష్ణా డెల్టా సిస్టమ్ చీఫ్ ఇంజనీర్ ప్రకాశం బ్యారేజ్ ముందుభాగంలోని ఇసుక ప్రదేశాలలో పూడిక తొలగింపునకు ఏపీసీఆర్‌డీఏకు అప్పగిస్తారు. పరిశ్రమలు, వాణిజ్య(ఖనిజాలు) శాఖ ద్వారా జలవనరుల శాఖకు బదులుగా ఏపీసీఆర్‌డీఏకి అన్ని అవసరమైన అనుమతులు, క్లియరెన్స్‌లు పొందడానికి అధికారాలు బదలాయిస్తారు. జాతీయ హరిత ట్రిబ్యునల్. నూతన ఇసుక విధానం మార్గదర్శకాలు, సుప్రీం కోర్టు, ఇతర న్యాయస్థానాల ఆదేశాలు, పర్యావరణ, అటవీ, వాతావరణ మార్పు మంత్రిత్వ శాఖ మార్గదర్శకాలు, నది సంరక్షణ చట్టం నిబంధనలకు అనుగుణంగా ఇసుక తొలగింపు ద్వారా పొందిన ఇసుక పరిమాణాన్ని ధ్రువీకరించే బాధ్యతని జిల్లా స్థాయి ఇసుక కమిటీకి కేటాయించారు. ఈ కమిటీ ద్వారానే ఏజెన్సీకి చెల్లింపులు చేస్తారు. ఏపీ పొల్యూషన్ కంట్రోల్ బోర్డు నుంచి ఎన్విరాన్‌మెంటల్ క్లియరెన్స్‌లు పొందడానికి ఏపీసీఆర్‌డీఏ సమన్వయం చేసుకుంటుంది.

అమరావతి రాజధానిలో నిర్మాణ రంగం ఊపందుకోవడంతో భారీ మోతాదులో ఇసుక అవసరం ఏర్పడింది. ఇసుక కోసం ఆ శాఖ ఇప్పటికే గుంటూరు, కృష్ణా జిల్లాలకు ఇండెంట్ కూడా పంపించింది. అయితే అంత మోతాదులో ఇసుక సరఫరా చేయడానికి నిల్వలు లేవని రెండు జిల్లాలు నివేదించాయి. కృష్ణానదిలో పూడిక తీస్తే తప్ప రాజధాని అవసరాలకు సరిపడా ఇసుక లభ్యమయ్యే అవకాశం లేదు. దీనిని పరిగణనలోకి తీసుకొన్న ప్రభుత్వం ఇసుకకి సంబంధించి కీలక అధికారాలను ఏపీసీఆర్‌డీఏకి బదలాయించడం ద్వారా అమరావతి రాజధానికి ఎలాంటి ఇబ్బంది లేకుండా ఇసుక లభిస్తుందని చెబుతున్నది. ఇసుక మైనింగ్ ఆపరేషన్స్ మాత్రం యథాతథంగా కొనసాగుతాయి. పర్యవేక్షణ, నిఘా బాధ్యతలు మైనింగ్, రెవెన్యూ, పోలీసు శాఖల కిందనే ఉంటాయి. ఏజెన్సీ ఏమైనా అక్రమాలకు పాల్పడితే ఇప్పుడున్న నిబంధనల మేరకే చర్యలు తీసుకుంటారు. నదిలో నుంచి ఇసుకని బయటకు తీసి స్టాకు పాయింట్ల వద్దకు చేర్చే బాధ్యత ఏజెన్సీదే. స్టాకు పాయింట్ల వద్ద నుంచి ఇసుక లోడింగ్ ఛార్జీలు వసూలు చేసుకొని ఉచితంగా సరఫరా చేసే వ్యవహారాలు డీఎల్ఎస్‌సీ నిర్ణయం మేరకు తీసుకొంటారు.



జీజీహెచ్‌లో శిశువులకు దుస్తులు పంపిణీ



ప్రభుత్వాస్పత్రిలో దుస్తులు అందజేస్తున్న భాష్యం రామకృష్ణ, రమణ యశస్వి

సే వాట్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో..

గుంటూరు మెడికల్, జూలై 9 (ఆంధ్రజ్యోతి): గుంటూరు ప్రభుత్వ సమగ్రాస్పత్రి శిశు వైద్య విభాగంలోని చిన్నారులు బుధవారం కొత్త దుస్తులు ధరించి మురిసిపోయారు. ఆసుపత్రిలో వైద్యం పొందేందుకు వచ్చిన నాలుగేళ్లలోపు వయస్సు కలిగిన 350 మంది చిన్నారులకు విదేశాల నుంచి దిగుమతి చేసుకున్న రెడిమేడ్ దుస్తులను ఓ స్వచ్ఛంద సంస్థ ఉచితంగా అందజేసింది. రంగు రంగుల్లో ఆకర్షణీయంగా ఉన్న దుస్తులను తమ బిడ్డలకు తొడిగిన తల్లులు ఆనందంతో మురిసిపోయారు. గుంటూరు జిల్లా ఉండవల్లికి చెందిన ఎస్ మారుతీ వేణుగోపాల్, ఆయన కుమార్తె నీరజ, తమ సే వాట్ స్వచ్ఛంధ సంస్థ తరఫున ఈ దుస్తులను చిన్నారులకు అందజేశారు. ఇవన్నీ విదేశాల నుంచి వచ్చిన నాణ్యమైన దుస్తులు కావడం విశేషం. పిల్లలు దానం తీసుకుంటు న్నారనే భావన రాకుండా ఉండేందుకు...నచ్చిన దుస్తులను పిల్లలే ఎంచుకొని తీసుకొనే విధంగా వినూత్నంగా ఈ కార్యక్రమం నిర్వహించారు. సమాజంలో ఒకటి నుంచి నాలుగేళ్లలోపు వయస్సు గల అనాధ పిల్లలకు, అవసరమైన పేద పిల్లలకు నూతన దుస్తులు అందించేందుకు ఏర్పాటు చేసిన ఈ సే వాట్ సంస్థను గత ఏడాది స్వయంగా ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ప్రారంభించడం విశేషం. వీరి సేవా నిరతిని పవన్ కల్యాణ్ అభినందించారు.

ఏడాదిలో 7350 మంది పిల్లలకు పంపిణీ

గతంలో నీరజ గుంటూరులోని భాష్యం విద్యా సంస్థల్లో విద్యాభ్యాసం చేశారు. ఈ నేపథ్యంలో ప్రభుత్వాస్పత్రిలో బుధవారం జరిగిన దుస్తుల పంపిణీ కార్యక్రమానికి తన గురువుభాష్యం విద్యాసంస్థల అధినేత భాష్యం రామకృష్ణను ఆమె ఆహ్వానించారు. ప్రభుత్వాస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ రమణ యశస్వితో కలసి భాష్యం రామకృష్ణ, వేణుగోపాలరావు, నీరజ తదితరులు చిన్నారులకు నూతన వస్త్రాలు పంపిణీ చేశారు. వేణుగోపాలరావు, నీరజ మాట్లాడుతూ తమ సంస్థ ప్రారంభించినప్పటి నుంచి ఇప్పటి వరకు పలు ప్రాంతాల్లో 7350 మందికి దుస్తులు అందజేసినట్లు తెలిపారు. భాష్యం రామకృష్ణ, రమణ యశస్వి మాట్లాడుతూ సమాజంలో అనాధ, పేద పిల్లలకు దుస్తులు కొరత ఉందని, దీనిని గుర్తించిన సే వాట్ సంస్థ పిల్లలకు కొత్త బ్రాండెడ్ దుస్తులు అందజేయడం అభినందనీయమన్నారు.

సోలార్.. బాదుడు

మిగులు విద్యుత్ ఇస్తున్నా తప్పని భారం



- ఏడాదిగా చెల్లింపులు నిల్.. వినియోగదారుల ఆగ్రహం
- చార్జీల పేరుతో ప్రతి నెలా రూ.400 నుంచి 500 వసూలు
- పీఎం సూర్యఘర్ రిజిస్ట్రేషన్లు 87,936, పూర్తయినవి 1,640

గుంటూరు, జూలై 9 (ఆంధ్రజ్యోతి): సోలార్ విద్యుత్ ప్లాంటు పెట్టించుకుంటే నాణ్యమైన విద్యుత్‌తో పాటు బిల్లుల భారం తగ్గుతుంది.. పైగా మిగులు విద్యుత్ ద్వారా ఆర్థిక లబ్ధి జరుగుతోంది.. అని ట్రాన్స్‌కో అధికారులు ప్రచారం చేస్తున్నారు. అయితే పరిస్థితి అందుకు పూర్తి విరుద్ధంగా ఉంది. ఇప్పటికే సోలార్ విద్యుత్ బిగించుకున్న వారు బిల్లుల భారంతో అల్లాడుతున్నారు. ఉచిత విద్యుత్ అని భావించిన పలువురు సోలార్ విద్యుత్ వేలల్లో వెచ్చించి ఏర్పాటు చేసుకున్నారు. ఒకసారి పెట్టుబడి పెడితే ఇక పాతికేళ్ల విద్యుత్ భారం ఉండదని భావించి పలువురు ముందుకు వచ్చారు. కేంద్ర ప్రభుత్వం కూడా పీఎం సూర్యఘర్ పేరుతో భారీగా రాయితీలు ప్రకటించడంతో అప్పులు చేసి సోలార్ ప్లాంట్లు పెట్టించుకున్నారు. తీరా నెల తిరిగేసరికి వచ్చే కరెంటు బిల్లును చూసి మోసపోయామని వినియోగదారులు గగ్గోలు పెడుతున్నారు. ఉత్పత్తి అయిన విద్యుత్‌కు ప్రభుత్వం డబ్బులు ఇవ్వడం మాటేమోగానీ.. ప్రతి నెలా చార్జీల రూపంలో వందల్లో కాజేస్తోందని వాపోతున్నారు. ఈ పరిణామాలతో పీఎం సూర్యఘర్ స్కీము అబాసుపాలవుతోంది. గుంటూరు జిల్లాలో ఈ ఏడాది మే నాటికి 87,936 రిజిస్ట్రేషన్లు జరగ్గా 1,640 మంది మాత్రమే సోలార్ ప్లాంట్లు పెట్టించుకున్నారు. సోలార్ విద్యుత్ ప్లాంటు ఏర్పాటుకు ఒక్కో కిలోవాట్‌కు రూ.75 వేల వరకూ ఖర్చవుతోంది. గత వైసీపీ ప్రభుత్వం వేసిన విద్యుత్ భారాలను మోయలేక కొంతమంది, కేంద్రం ప్రకటించిన భారీ రాయితీలు ఆశాజనకంగా ఉండడంతో మరి కొందరు సోలార్ వైపు మొగ్గు చూపారు. కరెంటు బిల్లుకు కట్టే డబ్బులేవో ప్రతి నెలా బ్యాంకుల్లో ఈఎంఐ కట్టుకోవచ్చని అనేక మంది రుణాలు తీసుకుని సోలార్ ప్లాంట్ ను ఏర్పాటు చేసుకున్నారు. అయితే రుణాలకు ఈఎంఐ తోడు వారికి ఇప్పుడు ప్రతి నెలా రూ.400 నుంచి 500 వరకూ కరెంటు బిల్లు కట్టాల్సి రావడంతో వారంతా లబోదిబోమంటున్నారు.

వినియోగం లేకపోయినా వసూళ్లు..

సోలార్ ప్లాంట్లు పెట్టుకుని ప్రతి రోజూ విద్యుత్‌ను తయారు చేసుకుని తమ విద్యుత్ తామే వాడుకుంటున్న వారిపై ట్రాన్స్‌కో చార్జీల రూపంలో బాదేస్తోంది. ప్రతి నెలా 100 నుంచి 200 యూనిట్ల విద్యుత్‌ను ఇస్తున్న వినియోగదారులపై కస్టమర్, గ్రిడ్ చార్జీల రూపంలో రూ.300 నుంచి 350 వరకు బిల్లులు కట్టాల్సి వస్తోంది. అదే ట్రాన్స్‌కో విద్యుత్ పది యూనిట్లు వాడుకున్నా బిల్లు 400 నుంచి 500 వందలకు పెరిగిపోతోంది. విద్యుత్ వినియోగం సున్నా ఉంటే స్థిర చార్జీలు రూ.30, కస్టమర్ చార్జీలు రూ.30 నుంచి 50, విద్యుత్ సుంకం రూ.1.86, సర్‌చార్జి 25, గ్రిడ్ చార్జీలు కిలోవాట్‌కు రూ.15 చొప్పున, ఒకరకం ఎఫ్‌పీపీసీ చార్జీలు రూ.144, రెండో రకం ఎఫ్‌పీపీసీఏ చార్జిలు రూ.79, కొత్తగా పెట్టించుకున్నవారికి మూడో రకం ఎఫ్‌పీపీసీఏ చార్జీలు మరో రూ.100 అదనంగా కట్టాల్సి వస్తోంది.

రాష్ట్ర ప్రభుత్వ రాయితీలు శూన్యం..

రాష్ట్ర ప్రభుత్వం గ్రీన్, సోలార్ విద్యుత్‌పై విస్తృతంగా ప్రచారం చేస్తోంది. రాష్ట్రవ్యాప్తంగా ఈ ఏడాది చివరినాటికి 15 లక్షల కుటుంబాలకు సోలార్ ప్లాంట్లు ఏర్పాటు చేయాలని భావిస్తోంది. అందులోభాగంగా కేంద్రం ఇచ్చే రాయితీలకు తోడు అదనంగా రాయితీలు ప్రకటించింది. కేంద్ర ప్రభుత్వం సూర్యఘర్ పథకం కింద ప్రస్తుతం ఒక కిలో వాట్ సోలార్ ప్లాంటుకు రూ.30 వేలు, రెండు కిలోవాట్లకైతే రూ.60 వేలు, మూడు కిలోవాట్లకైతే రూ.78వేలు చొప్పున భారీ సబ్సిడీ ఇస్తోంది. రాష్ట్ర ప్రభుత్వం ఎస్సీలకు రెండు కిలోవాట్ల సోలార్ ప్లాంటును ఉచితంగా ఏర్పాటు చేస్తానని చెబుతోంది. అదే సమయంలో బీసీలకు మూడు కిలోవాట్లకు కేంద్రం ఇచ్చే రూ.78 వేల రాయితీతోపాటు మరో 20 వేలు అదనంగా ఇస్తానని చెబుతోంది. ఆ ప్రకారం భారీగా పీఎం సూర్యఘర్ కోసం రిజిస్ట్రేషన్లు చేస్తోంది. అయితే ఆచరణలో ఒక్క ప్లాంటుకు కూడా రాష్ట్ర ప్రభుత్వం నుంచి అదనపు సహాయం అందలేదు. ఈ పరిస్థితుల్లో గుంటూరు జిల్లాలో ఇప్పటి వరకూ 87,936 రిజిస్ట్రేషన్లు జరగ్గా పీఎం సూర్యఘర్ 1,640 మంది మాత్రమే సోలార్ ప్లాంట్లు పెట్టించుకున్నారు. కిందటేడాది జూన్ నాటికి ఈ సంఖ్య 917గా ఉంది. అంటే ఏడాది కాలంలో జిల్లాలో 723 మంది మాత్రమే సోలార్ ప్లాంట్లు పెట్టించుకున్నారు. బాపట్ల, పల్నాడు జిల్లాల్లో సోలార్ ప్లాంట్ల సంఖ్య 1000 కంటే తక్కువగా ఉంది. దీనిని బట్టి సోలార్ విద్యుత్ పట్ల ప్రజల్లో ఎంతటి విముఖత వ్యక్తమవుతోందో ఊహించవచ్చు.

● మిగులు విద్యుత్తుకు చెల్లింపులు ఎక్కడ?

పీఎం సూర్యఘర్ పథకం కింద లబ్దిదారులు 'ఆన్ గ్రిడ్' పద్ధతిలో సోలార్ ప్లాంట్లు ఏర్పాటు చేసుకోవాలి. ఆన్ గ్రిడ్ అంటే.. సోలార్ ద్వారా తయారైన విద్యుత్ గ్రిడ్‌కు వెళ్లిపోతుంది. గ్రిడ్ ద్వారా వచ్చే విద్యుత్‌ను వినియోగదారుడు వాడుకుంటాడు. ఈ రెండింటినీ లెక్కగట్టి బిల్లు వేస్తారు. వినియోగదారుడు వాడుకున్న విద్యుత్ కంటే, ఉత్పత్తి చేసిన విద్యుత్తు ఎక్కువగా ఉంటే దాన్ని మిగులు విద్యుత్‌గా ప్రకటించి దానికి నగదు చెల్లిస్తారు. గతంలో యూనిట్‌కు రూ.4.17గా ధర నిర్ణయించగా, తాజాగా కూటమి ప్రభుత్వం దాన్ని రూ.2.09 పైసలకు తగ్గించింది. అయితే ఆ డబ్బులు కూడా వినియోగదారులకు చెల్లించడం లేదు. ఏటా జూన్, డిసెంబరులో లెక్కచూసి వినియోగదారుడికి నగదు చెల్లించాలి. అయితే సోలార్ ప్లాంటు పెట్టుకుని ఏడాది పూర్తయినా ఇప్పటి వరకూ మిగులు విద్యుత్ లెక్కలు వేయకుండా అధికారులు మీనమేషాలు లెక్కిస్తున్నారని వినియోగదారులు వాపోతున్నారు.

ప్లాస్టిక్ కొంటారు.. పైసలిస్తారు

- స్వచ్ఛ రథం పేరుతో కొత్త కార్యక్రమానికి శ్రీకారం
- గుంటూరు రూరల్ మండలంలో ప్రయోగం

గుంటూరు సిటీ, జూలై 9(ఆంధ్రజ్యోతి): ఇంట్లో పనికి రాకుండా ఉండే ప్లాస్టిక్ డబ్బాలు.. పేపర్లు కొంటానికి ఎవరు వస్తారా.. అని ఇంక ఎదురు చూసే అవసరం లేదు. వాటిని ప్రభుత్వమే కొనుగోలు చేసి పైసలు చెల్లించే కొత్త కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. పంచాయతీ రాజ్ శాఖ మంత్రి పవన్ కల్యాణ్, కమిషనర్ కృష్ణ తేజ అత్యంత ప్రీతి పాత్రంగా రూపొందించిన ఈ కార్యక్రమం పేరు స్వచ్ఛ రథం. దాని అమలుకు గుంటూరు రూరల్ మండలాన్ని పైలెట్ ప్రాజెక్టుగా ఎంపిక చేశారు. గురువారం గుంటూరు రూరల్ మండలంలోని లాల్‌పురంలో ఉమ్మడి జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ కత్తెర హెనీ క్రిస్టీనా, సీఈఓ జ్యోతి బసు, డీపీఓ బీవీఎస్ సాయికుమార్ స్వచ్ఛ రథం కార్యక్రమం ప్రారంభిస్తారు. నూతనంగా ప్రారంభించనున్న స్వచ్ఛ రథం కార్యక్రమంలో ప్లాస్టిక్ బాటిల్లు, న్యూస్ పేపర్లు, ప్లాస్టిక్ కవర్లు, పుస్తకాలు, పాల ప్యాకెట్ల కవర్లు, అట్టలు, ప్యాకింగ్ కవర్లు, నూనె డబ్బాలు, గాజు సీసాలు, ఎలక్ట్రానిక్ వ్యర్థములు కంప్యూటర్లు, కీబోర్డులు, క్లాప్ మిత్రా ద్వారా ప్రభుత్వమే కొనుగోలు చేస్తుంది. అందుకు గాను ఇంట్లోకి అవసరం అయిన నిత్యావసర వస్తువులను అందజేస్తారు. చెత్త నుంచి సంపద సృష్టి అనే కాన్సెప్ట్‌తో ఈ కార్యక్రమం ప్రారంభిస్తున్నట్లు సీఈఓ జ్యోతి బసు తెలిపారు.



నూతనంగా ఆరంభించనున్న స్వచ్ఛ రథం

పల్నాడు వార్తలు

◆ నరసరావుపేట ◆ వినుకొండ ◆ చిలకలూరిపేట

నల్ల బర్లీ పొగాకు సాగు నిషేధం: ఎంఏవో సరిత

చిలకలూరిపేట, జూలై 9 (ఆంధ్రజ్యోతి): ఈ సీజన్లో నల్ల బర్లీ పొగాకు సాగు నిషేధించినట్టు ఎంఏవో సీహెచ్ సరిత బుధవారం చెప్పారు. ఎవరైనా ఆ పంటను వేస్తే తొలగించడం జరుగుతుందన్నారు. చిలకలూరిపేట మండలం కావూరు, లింగంగుంట్ల గ్రామాలలో బుధవారం వ్యవసాయశాఖ ఆధ్వర్యంలో పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రత్యామ్నాయ పంటలైన మొక్కజొన్న, శనగ, అపరాల వైపు మొగ్గు చూపాలని రైతులను కోరారు. కౌలు రైతులు తప్పనిసరిగా గుర్తింపు కార్డులు తీసుకోవాలన్నారు. వ్యవసాయ విస్తరణాధికారి ఎస్.ప్రవీణ్, గ్రామ వ్యవసాయ సహాయకురాలు కె.రాణి పాల్గొన్నారు.

ఉపాధికల్పనకు కూటమి ప్రభుత్వం కృషి

● చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు



సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో పాల్గొన్న చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు

వినుకొండ, జూలై 9 (ఆంధ్రజ్యోతి): ఉపాధి కల్పనలకు కూటమి ప్రభుత్వం కృషి చేస్తోందని చీఫ్‌విప్ జీవీ ఆంజనేయులు అన్నారు. సుపరిపాలనలో తొలి అడుగు ఇంటింటికి టీడీపీ ప్రచార కార్యక్రమం మండలంలోని చీకటీగలపాలెంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న చీఫ్‌విప్ జీవీ ఆంజనేయులు మాట్లాడుతూ సీఎం చంద్రబాబు నాయుడు, లోకేశ్‌బాబు, పవన్‌కల్యాణ్ నాయకత్వంలో రూ.9.30లక్షల కోట్లు పెట్టుబడులు పెట్టేందుకు కంపెనీలు ముందుకు వచ్చాయన్నారు. దీంతో రాష్ట్రంలో 8లక్షల మంది యువతకు ఉపాధి, ఉద్యోగావకాశాలు రానున్నాయన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఏడాది కాలంలో చేసిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరించారు. గత వైసీపీ పాలనలో గంజాయి, గుట్కా, డ్రగ్స్ ఆంధ్రగా మార్చి యువతను నాశనం చేశారని అన్నారు. నాడు భయంతో పలువురు పారిశ్రామికవేత్తలు రాష్ట్రాన్ని వీడిపోవటంతో యువత ఉద్యోగ ఉపాధి అవకాశాలు కోల్పోయారన్నారు. కార్యక్రమంలో జీడీసీసీబీ చైర్మన్ మక్కెన మల్లికార్జున రావు, టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పశు పోషకులకు దాణా పంపిణీ

వినుకొండ టౌన్, జూలై 9 (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వ రాయితీలను పాడి రైతులు సద్వినియోగం చేసుకోవాలని ప్రభుత్వ చీఫ్‌విప్ జీవీ ఆంజనేయులు తెలిపారు. పశుగ్రాస వారోత్సవాల్లో భాగంగా మండలంలోని చీకటీగలపాలెంలో అవగాహన సదస్సు నిర్వహించారు. సబ్సిడీపై విత్తనాలు, దాణాలను రైతులకు పంపిణీ చేశారు. కార్యక్రమంలో డీసీసీబీ చైర్మన్ మక్కెన మల్లికార్జున రావు, వినుకొండ ఏరియా పశువైద్యశాల అసిస్టెంట్ డైరెక్టర్ ఎన్. శ్రీరాములు, గ్రామ సర్పంచ్ వెంకటరెడ్డి, లావు తిరుపతిరాయుడు, క్లస్టర్ ఇంచార్జి వెంకటేశ్వర రెడ్డి, పిట్టంబండ పశువైద్యాధికారి డాక్టర్ అమీర్ బాషా, అంబులెన్స్ పశువైద్యాధికారి డాక్టర్ మనోజ్, సిబ్బంది పాల్గొన్నారు.

అగ్ని బాధితులకు ఆర్థికసాయం

బొల్లాపల్లి, జూలై 9 (ఆంధ్రజ్యోతి): మండలంలోని సరికొండపాలెంలో ఇటీవల జరిగిన అగ్ని ప్రమాదంలో సర్వం కోల్పోయిన మూడు కుటుంబాలకు ప్రభుత్వ చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు బుధవారం పరామర్శించారు. ఈ సందర్భంగా శివ శక్తి లీలా అంజన్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో బాధితులకు వంట సామాన్లు, బియ్యం, నగదు సాయాన్ని అందజేశారు. కార్యక్రమంలో జిల్లా జీడీసీసీబీ చైర్మన్ మక్కెన మల్లికార్జునరావు, టీడీపీ నాయకులు పెమ్మసాని నాగేశ్వరరావు, ఎలిశెట్టి నరసింహారావు, కె.కొండలు, పరిటాల రామచంద్రయ్య తదితరులు ఉన్నారు.

● ఈపూరు: ఈపూరు సొసైటీ నూతన చైర్మన్‌గా నియమితులైన విడవలపాటి హనుమయ్యను చీఫ్ విప్ జీవి ఆంజనేయులు ఘనంగా సన్మానించారు. టీడీపీ జిల్లా అధికార ప్రతినిధి రాపర్ల జగ్గారావు, సీనియర్ నాయకులు మోదుగుల సత్యనారాయణ, సూరే కోటేశ్వరరావు, జి.శ్రీనివాసరావు తదితరులు ఉన్నారు.

● రొంపిచర్ల: ప్రజా సంక్షేమమే కూటమి ప్రభుత్వ ధ్యేయమని రాష్ట్ర గ్రంథాలయ పరిషత్ చైర్మన్ గోనుగుంట్ల కోటేశ్వరరావు పేర్కొన్నారు. మండలంలోని ఆరేపల్లిలో, రామిరెడ్డిపాలెం గ్రామాల్లో బుధవారం సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు పల్లెల నాగిరెడ్డి, పులుకూరి జగ్గయ్య, కుమ్మెత కోటిరెడ్డి, కొలికొండ కొండలు, శాఖమూరి రామ్మూర్తి, మొండితోక రామారావు, మన్నాన్ షరీఫ్, తాళ్ళూరి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.



సంక్షేమ పథకాలపై ప్రచారం చేస్తున్న గోనుగుంట్ల కోటేశ్వరరావు

12న మెగా నేత్రవైద్య శిబిరం

నరసరావుపేట టౌన్, జూలై 9 (ఆంధ్రజ్యోతి): పట్టణంలోని రాజాగారికోట డాక్టర్ కోడెల శివప్రసాదరావు ఆసుపత్రిలో ఈ నెల 12న ఉచిత మెగా నేత్ర వేద్య శిబిరం జరుగుతుందని మందాడి రవి బుధవారం తెలిపారు. ఉదయం 9గంటలకు వైద్య శిబిరం ప్రారంభమవుతుందన్నారు. డాక్టర్ కోడెల శివప్రసాదరావు చారిటబుల్ ట్రస్ట్, శంకర నేత్రాలయ ఆధ్వర్యంలో జరిగే ఉచిత మెగా నేత్ర వైద్యశిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

నరసరావుపేట లీగల్, జూలై 9 (ఆంధ్రజ్యోతి) విద్యుత్ మరమ్మతుల కారణంగా గురువారం పట్టణంలోని బరంపేటరోడ్ సెంటర్ సత్తెనపల్లి రోడ్లలో ఉదయం 7 గంటల నుంచి మధ్యాహ్నం 1గంట వరకు విద్యుత్ నిలిపివేయనున్నట్లు విద్యుత్ శాఖ ఏఈ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.

● నాదెండ్ల: మండలంలోని ఇర్లపాడు విద్యుత్ ఫీడర్‌లో మరమ్మతుల కారణంగా ఇర్లపాడు, ఎండుగుంపాలెం, బుక్కాపురం, రాజుగారిపాలెం, గున్నంవారిపాలెం గ్రామాల్లో గురువారం ఉదయం 9గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్టు డీఈఈ అశోక్‌కుమార్ తెలిపారు. వినియోగదారులు సహకరించాలని కోరారు.

కుంట పోరంబోకు భూములకు సరిహద్దులు ఏర్పాటు

నూజెండ్ల, జూలై 9 (ఆంధ్రజ్యోతి): మండలంలోని ఐనవోలు రెవెన్యూ పరిధిలోని కుంట పోరంబోకు భూములకు మండల సర్వేయర్ చండీరాణి బుధవారం హద్దులు ఏర్పాటుచేశారు. ఇటీవల యోగిరెడ్డిపాలెం గ్రామస్థులు కుంట భూములు అన్యాక్రాంతమయ్యాయని ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులుకు ఫిర్యాదు చేశారు. జీవీ ఆంజనేయులు ఆదేశాలతో రెవెన్యూ అధికారులు సర్వే నెంబరు 105/1ఏ 3.15 సెంట్లకు సరిహద్దులు ఏర్పాటు చేసి ప్రభుత్వ భూమిగా ప్రకటించారు.

19న ఉద్యమకారులను విడుదల చేయాలని సదస్సు

నరసరావుపేట టౌన్, జూలై 9 (ఆంధ్రజ్యోతి): కుల నిర్మూలనా పోరాట సమితి ఆధ్వర్యంలో అక్రమ కేసులలో శిక్ష అనుభవిస్తున్న ఉద్యమకారులను విడుదల చేయాలని రాష్ట్ర సదస్సు ఈ నెల 19న ఒంగోలులో జరుగుతుందని రాష్ట్ర కార్యదర్శి కే కృష్ణ అన్నారు. బుధవారం స్థానిక మార్కెట్ యార్డు ఆవరణలో కరపత్రాలు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కే కృష్ణ మాట్లాడుతూ కుల నిర్మూలన పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షుడు దుడ్డు ప్రభాకర్‌తోపాటు దేశవ్యాప్తంగా అనేక అక్రమ కేసులలో జైలు శిక్ష అనుభవిస్తున్న ఆదివాసి, ప్రజాస్వామిక వాదులు, ఉద్యమకారులను బేషరతుగా విడుదల చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో కేఎన్‌పీఎస్ ఉమ్మడి గుంటూరు జిల్లా ఉపాధ్యక్షుడు గొల్లపూడి చిన్న ప్రసాదు, సహాయ కార్యదర్శి జక్కా బ్రహ్మయ్య, చలంచర్ల అంజి, కంబాల ఏడుకొండలు, నల్లపాటి రామారావు, జీ రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

పంచాయతీ ప్రగతి సూచిక 2.0పై శిక్షణ

యడ్లపాడు, జూలై 9 (ఆంధ్రజ్యోతి): పంచాయితీ ప్రగతి సూచిక 2.0పై ఒకరోజు శిక్షణ కార్యక్రమం జరిగింది. మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో హేమలతా దేవి అధ్యక్షతన బుధవారం జరిగిన ఈ శిక్షణ కార్యక్రమానికి పంచాయతీ కార్యదర్శులు, ఇంజనీరింగ్, డిజిటల్ అసిస్టెంట్లు, ఏఎన్‌ఎంలు, మండల అధికారులు పాల్గొన్నారు. అనంతరం ఈవోపీఆర్డీ షేక్ జాకీర్ హుస్సేన్ పంచాయితీ కార్యదర్శులు బాపిరాజు, వెంకట్రావులు ప్రగతి సూచిక తయారీపై శిక్షణ ఇచ్చారు.

విత్తన దుకాణాల్లో అధికారుల తనిఖీలు

నరసరావుపేట రూరల్, జూలై 9 (ఆంధ్రజ్యోతి): పట్టణంలోని స్టేషన్ రోడ్‌లో ఉన్న విత్తన షాపులను జిల్లా వ్యవసాయ అధికారి, జగ్గారావు ఆధ్వర్యంలో మండల వ్యవసాయ అధికారి ఐశాంతి, సహాయ వ్యవసాయ సంచాలకులు కేవీ శ్రీనివాసరావు బుధవారం తనిఖీలు నిర్వహించారు. వరిలో రైతులకు అవసరమైన జేజీఎల్ 384 విత్తనరకం నిల్వలు అందుబాటులో ఉండేలా చూడాలని దుకాణదారులకు సూచించారు. విత్తన చట్టం 1966 ప్రకారం విత్తన డీలర్లు వ్యవహరించాలని, అతిక్రమిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

బొల్లాపల్లి సొసైటీ అధ్యక్షుడిగా వెంకట నారాయణ

బొల్లాపల్లి, జూలై 9 (ఆంధ్రజ్యోతి): బొల్లాపల్లి సొసైటీ అధ్యక్షుడిగా పెసల వెంకట నారాయణను నియమించినట్టు ప్రభుత్వం ఉత్తర్వులు జారీచేసింది. అలాగే పర్సన్‌లుగా మేరాజోత్ హనుమానాయక్, ఎలిశెట్టి రంగయ్య నియమితులయ్యారు. మండలంలోని మర్రిపాలెం గ్రామానికి చెందిన వెంకట నారాయణ గతంలో టీడీపీ మండల పార్టీ అధ్యక్షుడిగా పనిచేశారు. కాగా తమ నియామకానికి సహకరించిన ప్రభుత్వ చీఫ్ విప్, ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులుకు నారాయణ, హనుమానాయక్, ఎలిశెట్టి రంగయ్యలు కృతజ్ఞతలు తెలిపారు.

కార్మిక సంఘాల భారీ ర్యాలీ

సార్వత్రిక సమ్మె విజయవంతం



చిలకలూరిపేటలో కార్మిక సంఘాల ఆధ్వర్యంలో జరిగిన భారీ ర్యాలీ

చిలకలూరిపేట, జూలై 9 (ఆంధ్రజ్యోతి): కార్మిక సంఘాల ఆధ్వర్యంలో బుధవారం సార్వత్రిక కార్మిక సమ్మెను విజయవంతంగా నిర్వహించారు. వామపక్షలు, ప్రజా సంఘాలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, సీఐటీయూ, ఏఐటీయూసీ అనుబంధ సంఘాల కార్మికులతో పట్టణంలోని ఎన్‌ఆర్‌టీ సెంటర్ నుంచి కళామందిర్ సెంటర్ వరకు భారీ ర్యాలీ జరిగింది. బ్యాంకులలో కార్యకలాపాలకు అంతరాయం కలిగింది. కళామందిర్ సెంటర్ వద్ద ప్రజా సంఘాల నాయకులు మాట్లాడారు. పాత కార్మిక చట్టాలను పునరుద్ధరించి, కనీస వేతన చట్టాలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. కొవిడ్ సమయంలో ప్రవేశపెట్టిన మూడు వ్యవసాయ చట్టాలు, కార్మిక కోడ్‌లు వంటి చర్యలు ప్రజా వ్యతిరేకమైనవన్నారు. ర్యాలీలో తాళ్లూరి బాబురావు, పేరుబోయిన వెంకటేశ్వర్లు, ఎం రాధాకృష్ణ, పేలూరి రామారావు, షేక్ సుభాని, చెరుకుపల్లి నిర్మల, పి.భారతి తదితరులు పాల్గొన్నారు.

వినుకొండలో...

వినుకొండ టౌన్, జూలై 9 (ఆంధ్రజ్యోతి): దేశవ్యాప్తంగా జరుగుతున్న సార్వత్రిక సమ్మెలో భాగంగా సీపీఐ, సీపీఎం, సీపీఐ ఎంఎల్ లిబరేషన్ పార్టీ తదితర వామపక్ష పార్టీలు మద్దతు తెలిపాయి. ఈ సందర్భంగా పట్టణంలో ర్యాలీలు, నిరసన నిర్వహించారు. అనంతరం పలువురు నాయకులు మాట్లాడుతూ దేశంలోని పెట్టుబడిదారుల ప్రయోజనం కోసం కేంద్రంలో నరేంద్రమోదీ ప్రభుత్వం కార్మిక వ్యతిరేక లేబర్ కోడ్‌లను తీసుకొచ్చిందన్నారు. ప్రభుత్వం విద్యుత్, రవాణా, బ్యాంక్, ఇన్సూరెన్స్, స్టీల్ వంటి ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణను కేంద్ర ప్రభుత్వం విరమించుకోవాలన్నారు. రైతులు పండించిన పంటకు గిట్టుబాటు ధర కల్పించాలని, సుప్రీంకోర్టు తీర్పుప్రకారం సమాన పనికి సమాన వేతనం అమలు చేయాలని డిమాండ్ చేశారు. పోరాటాలతోనే సమస్యలు పరిష్కారమవుతాయన్నారు. కార్యక్రమాల్లో వామపక్ష నాయకులు పాల్గొన్నారు.

కనీస వేతన చట్టాన్ని అమలు చేయాలి

రొంపిచర్ల, జూలై 9 (ఆంధ్రజ్యోతి): కనీస వేతన చట్టాన్ని అమలు చేయాలని సీఐటీయూ మండల కార్యదర్శి సరికొండ వెంకటేశ్వరరాజు డిమాండ్ చేశారు. మండల కేంద్రమైన రొంపిచర్లలో చెరువుకట్ట సెంటర్ నుంచి తహసీల్దార్ కార్యాలయం వరకు బుధవారం ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పని దినాలను పెంచి వేతనాలను పెంచలేదన్నారు. అదేవిధంగా కార్మికుల సమస్యలను పట్టించుకోవటం లేదన్నారు. దేశ వ్యాప్త సమ్మెలో భాగంగా ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. రొంపిచర్ల హైవే అండర్ గ్రౌండ్ బ్రిడ్జిని ఏర్పాటు చేయాలని తెలిపారు. సమస్యలపై తహసీల్దార్ బండి నిర్మలకు వినతి పత్రాన్ని అందజేశారు. కార్యక్రమంలో కామినేని రామారావు, బండారుపల్లి నాగేశ్వరరావు, గవర్రాజు లక్ష్మీ, బాలకోటయ్య, నరేష్, ఫణీంద్ర తదితరులు పాల్గొన్నారు.

కార్మిక కోడ్‌లను ఉపసంహరించుకోవాలి: దొప్పలపూడి

నరసరావుపేట టౌన్, జూలై 9 (ఆంధ్రజ్యోతి): ఉద్యోగులను కట్టుబానిసలుగా మార్చే కార్మిక కోడ్‌లను ఉపసంహరించుకోవాలని పీఏసీఎస్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు దొప్పలపూడి శ్రీనివాసరావు డిమాండ్ చేశారు. బుధవారం పట్టణంలోని సహకార బ్యాంకు వద్ద దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో భాగంగా ఉద్యోగులు ఆందోళన నిర్వహించారు. ఈ సందర్భంగా దొప్పలపూడి శ్రీనివాసరావు మాట్లాడుతూ అనేక త్యాగాలతో సాధించుకున్న కార్మిక హక్కులపై దాడి ఆపాలన్నారు. సహకార వ్యవస్థలో వ్యవస్థాగత మార్పులు చేపట్టాలని, సహకార సంఘాలకు ఆర్థిక మూలధన సాయం అందించాలన్నారు. కార్యక్రమంలో జిల్లా కోశాధికారి మహిపతి లక్ష్మీనారాయణ, కె.శ్రీనివాసరావు, షేక్ రహీమ్ జానీ, తోట రాంబాబు తదితరులు పాల్గొన్నారు.



వినుకొండ: సార్వత్రిక సమ్మెలో పాల్గొన్న వామపక్ష నాయకులు

డాక్టర్ అంజిరెడ్డి వైద్యశాలలో ఈఎస్ఐ సౌకర్యం

నర్సరావుపేట లీగల్ జులై 9 (ఆంధ్రజ్యోతి): పట్టణంలోని డాక్టర్ అంజిరెడ్డి వైద్యశాలలో సాధారణ ప్రజానీకానికి ఈఎస్ఐ వైద్యసేవలు అందుబాటులోకి వచ్చినట్లు వైద్యశాల నిర్వాహకులు డాక్టర్ లోకిరెడ్డి శ్రీనివాసరెడ్డి మంగళవారం తెలిపారు. ఈ పథకంపై ఖరీదైన వైద్యాన్ని పేదలకు అర్హులైన వారికి అందించినట్లు ఆయన తెలిపారు. పల్నాడు జిల్లా గురజాలకు చెందిన మరియమ్మ అనే వృద్ధురాలికి ఆటోవెనుక చక్రం ఎక్కటంతో కాలు నుజ్జునుజ్జయింది. ఆమెను నరసరావుపేటలోని ప్రైవేటు ఆసుపత్రులకు తీసుకువెళ్లగా కాలు తొలగించాలని సూచించారన్నారు. అయితే ఆమె నరసరావుపేటలోని డా.అంజిరెడ్డి హాస్పిటల్స్‌ను సంప్రదించగా, ఆర్థోపెడిక్, ఎముకల కీళ్ల శస్త్రచికిత్స నిపుణుడు డా.నవీన్ సుంకర ఆధ్వర్యంలో ఆధునిక టెక్నాలజీతో క్లిష్టమైన ఆపరేషన్ చేసి, అనంతరం ప్లాస్టిక్‌సర్జన్ సహకారంతో చర్మ పునరుద్ధరణ చేశారని తెలిపారు. దీంతో ఆమె నడిచే స్థితికి చేరుకుదన్నారు.. మరియమ్మకు ఈఎస్ఐ కార్డు ఉండటంతో, లక్షల్లో అయ్యే ఈ ఆపరేషన్స్‌ను ఆసుపత్రిలో ఉచితంగా అందించామని తెలిపారు. ఇలాంటి క్లిష్టమైన, పెద్ద ఆపరేషన్లు పల్నాడు, బాపట్ల, ప్రకాశం జిల్లాల్లో మొదటిసారి జరగడం గర్వకారమని డా.లోకిరెడ్డి శ్రీనివాసరెడ్డి తెలిపారు. ప్రజలు ఈ వైద్యసేవలను వినియోగించుకోవాలని కోరారు.

ఎంఎస్ఎంఈతో అనేక ప్రయోజనాలు

● ఏఎంరెడ్డి కళాశాల సదస్సులో డాక్టర్ బీజయ్ కుమార్ సాహు



డాక్టర్ బిజయ్ కుమార్ సాహుకు జ్ఞాపిక అందజేస్తున్న శాంతి శ్రీనివాసరెడ్డి తదితరులు

నరసరావుపేట టౌన్, జూలై 9 (ఆంధ్రజ్యోతి): స్టార్టప్‌లు, యువ పారిశ్రామిక వేత్తలకు ఎంఎస్ఎంఈతో అనేక ప్రయోజనాలు ఉన్నాయని సైన్స్ అండ్ టెక్నాలజీ మంత్రిత్వ శాఖ శాస్త్రీయ, పారిశ్రామిక పరిశోధన విభాగం ప్రతినిధి డాక్టర్ బీజయ్‌కుమార్ సాహు అన్నారు. స్థానిక పెట్లూరివారిపాలెంలోని ఏఎంరెడ్డి విద్యాసంస్థలలో ఇంటలెక్చువల్ ప్రాపర్టీ రైట్స్, పేటెంట్లు, సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమలపై అవగాహన కార్యక్రమం జరిగింది. నేషనల్ రీసెర్చ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్‌తో సంయుక్తంగా కళాశాలలో ఈ సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ బీజయ్‌కుమార్ సాహు మాట్లాడుతూ ఇంటలెక్చువల్ ప్రాపర్టీ హక్కులు ఎలా పొందాలి, కొత్త ఆవిష్కరణలకు పేటెంట్ ఎలా దాఖలు చేయాలో తెలియజేశారు. ప్రత్యేక అతిథి కళాశాల సెక్రటరీ శాంతి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు పరిశోధన, ఆవిష్కరణపై ఆసక్తిని పెంచుకోవాలని సూచించారు. ఇంజనీరింగ్ ప్రిన్సిపాల్ డాక్టర్ సీహెచ్ మల్లికార్జున, డిప్లొమో ప్రిన్సిపాల్ డాక్టర్ కే కృష్ణారెడ్డి, ఫార్మసీ ప్రిన్సిపాల్ డాక్టర్ పీ భార్గవభూషణరావులు మాట్లాడుతూ విద్యార్థులకు సాంకేతిక విజ్ఞానంలో కొత్త మార్గాలను అందించేందుకు ఉపయోగపడుతుందన్నారు. ఇంజనీరింగ్, ఫార్మసీ ఫ్యాకల్టీ సభ్యులు పాల్గొని డాక్టర్ బీజయ్‌కుమార్ సాహు అందించిన మార్గదర్శకాలను చర్చించి వాటిని విద్యా విధానంలో సమన్వయం చేయాలని నిర్ణయించారు.

పంచాయతీల అభివృద్ధికి ప్రణాళికలు రూపొందించాలి

● శావల్యాపురం ఎంపీడీవో సీతారామయ్య



సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీడీవో సీతారామయ్య

శావల్యాపురం, జూలై 9 (ఆంధ్రజ్యోతి): 2025-26 ఆర్థిక సంవత్సరానికి మండలంలోని 15 గ్రామ పంచాయతీల్లో చేపట్టవలసిన అభివృద్ధి పనులపై అన్ని శాఖల అధికారులు సమర్థవంతమైన ప్రణాళికలను రూపొందించి గ్రామాల అభివృద్ధిలో కీలకపాత్ర పోషించాలని ఎంపీడీవో పేరుమీన సీతారామయ్య అన్నారు. మండల పరిషత్ కార్యాలయంలో పంచాయతీ పురోగతి సూచిక 2.0పై పంచాయతీ కార్యదర్శులు, ఇంజనీరింగ్ అసిస్టెంట్‌లు, ఏఎన్‌ఎంలు, వెలుగు సీసీలకు బుధవారం శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎంపీడీవో మాట్లాడుతూ స్థానిక అభివృద్ధి లక్ష్యాల ద్వారా జాతీయ స్థాయిలోని సుస్థిర అభివృద్ధి లక్ష్యాలను సాకారం చేసేందుకు అన్నిశాఖల అధికారులు కృషి చేయాలన్నారు. గ్రామపంచాయతీల్లో అమలు చేయాల్సిన 9 అంశాలను సమర్థవంతంగా అమలుచేసి ప్రతి గ్రామ పంచాయతీ 100శాతం స్కోర్‌ను సాధించేలా కృషి చేయాలన్నారు. గ్రామస్థాయిలో అధికారులు ప్రజాప్రతినిధుల సహకారంతో గ్రామ పంచాయతీలను బలోపేతం చేసేందుకు చేపట్టాల్సిన అభివృద్ధి పనులు గుర్తించి ఆన్‌లైన్‌లో నమోదు చేయాలన్నారు. కార్యక్రమంలో ఈవోపీఆర్డీ సుగుణ, ఎంఈవో సాంబశివరావు, పంచాయతీ కార్యదర్శి యాకోబు తదితరులు పాల్గొన్నారు.

● బొల్లాపల్లి: మండల కేంద్ర మైన ఎంపీడీవో కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులకు, సచివాలయ సిబ్బందికి పంచాయతీల అభివృద్ధి, పురోగతిపై ఒక రోజు శిక్షణ కార్యక్రమాన్ని ఎంపీడీవో సీతారామయ్య బుధవారం నిర్వహించారు. పంచాయతీల స్థాయిలో అభివృద్ధి లక్ష్యాలు, పురోగతిలో వచ్చే లోపాలను వివరించారు. పంచాయతీలు ఒక దానికంటే ఒకటి మెరుగ్గా పనిచేయాలన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ బత్తి రాములు, సచివాలయ వెల్ఫేర్ అసిస్టెంట్‌లు, డిజిటల్ అసిస్టెంట్‌లు, ఏఎన్‌ఎంలు, అంగన్‌వాడీ సూపర్‌వైజర్లు పాల్గొన్నారు.

పల్నాడు జిల్లా పీజీఆర్‌ఎస్‌పై సమీక్ష

నరసరావుపేట రూరల్, జూలై 9 (ఆంధ్రజ్యోతి): జిల్లాస్థాయి అధికారులు, మండల అధికారులతో సీఎంవో వెలగపూడి, అమరావతి నుంచి అధికారులు సమీక్ష, శిక్షణ కార్యక్రమం బుధవారం నిర్వహించారు. కార్యక్రమంలో జిల్లా పీజీఆర్‌ఎస్ నోడల్ అధికారి, సిబ్బంది అధికారులందరికీ శిక్షణ నిర్వహించారు. ఈ శిక్షణ కార్యక్రమంలో అర్జీలు తీసుకున్నప్పటి నుంచి తిరిగి ఆ సమస్య పరిష్కరించే వరకు పాటించవలసిన నియమావళిని వివరించారు. అదేవిధంగా జిల్లా కేంద్ర కార్యాలయంతో పాటు మండల కేంద్రంలో కూడా ప్రజా సమస్యల పరిష్కార కాయక్రమాన్ని నిర్వహించి నిబంధనలకు అనుగుణంగా సమస్యలను పరిష్కరించాలని శిక్షణలో తెలిపారు. సమస్యలను పరిష్కరించిన విధానంలో మొదటి స్థానంలో ఉన్న వినుకొండ తహసీల్దార్, మాచర్ల తహసీల్దార్‌లను అభినందించారు. అలాగే నరసరావుపేట, పెదకూరపాడు తహసీల్దార్ల పనితీరును మార్చుకోవాలని ఆదేశించారు.

ప్రసన్నకుమార్‌రెడ్డిపై చర్యలు తీసుకోవాలి

● రాష్ట్ర నాయీబ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ గంగాధర్

నరసరావుపేట టౌన్, జూలై 9 (ఆంధ్రజ్యోతి): ప్రసన్నకుమార్‌రెడ్డిపై జగన్ మోహన్‌రెడ్డి చర్యలు తీసుకోకపోవడం మహిళలను అవమానించడమేనని రాష్ట్ర నాయీబ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ మద్దిరాల గంగాధర్ బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. తెలుగుదేశం పార్టీ మొదటినుంచి మహిళలను గౌరవించి వారికి తగిన ప్రాధాన్యం కల్పిస్తుందన్నారు. కానీ వైసీపీ నేతలు హేయమైన వ్యాఖ్యలతో, అసభ్య పదజాలంతో మహిళలను రోజుకోవిధంగా అవమానిస్తున్నారన్నారు. నిస్సిగ్గుగా, అవమానకరంగా మాట్లాడుతున్నా జగన్ మోహన్‌రెడ్డి స్పందించకుండా ప్రోత్సహిస్తున్నారని అన్నారు. మహిళా ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డిపై వైసీపీ నేత, మాజీ ఎమ్మెల్యే ప్రసన్నకుమార్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలు వైసీపీ దిగజారుడుతనానికి పరాకాష్ట అన్నారు. మహిళల ఆత్మగౌరవాన్ని, ఆత్మవిశ్వాసాన్ని దెబ్బతీసేలా మాట్లాడిన వైసీపీ నేతలపై ప్రభుత్వం చట్టపరమైన చర్యలు తీసుకుంటుందన్నారు.

వారం రోజుల్లో ఆక్రమణలు తొలగించండి: కమిషనర్

చిలకలూరిపేట, జూలై 9 (ఆంధ్రజ్యోతి): చిలకలూరిపేట మున్సిపాలిటీ పరిధిలో ఉన్న అక్రమణలను వారం రోజులలోగా ఆక్రమణదారులే స్వయంగా తొలగించాలని మునిసిపల్ కమిషనర్ పి.శ్రీహరిబాబు బుధవారం అన్నారు. పట్టణంలో అక్రమణలకు గురైన రోడ్లు, ట్రాఫిక్ సమస్యలు, ప్రమాదాలపై విలేకరులతో మాట్లాడుతూ ఆయన నరసరావుపేట రోడ్డు, పసుమర్రు రోడ్డు తదితర ప్రాంతాలలో పేదలకు ఇళ్లు కేటాయించినప్పటికీ, ప్రజలు గుడిసెలు వేసుకుని రోడ్లపైనే వ్యాపారాలు కొనసాగిస్తున్నారన్నారు. అడ్డరోడ్డు సెంటర్లో, కోటప్పకొండ రోడ్డులో షాపులు, కేబీ రోడ్డు, నరసరావుపేట సర్కిల్ నుంచి సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం వైపు వెళ్లే రోడ్డులో కూడా ఆక్రమణలు ఎక్కువగా ఉన్నాయని అన్నారు. అనేకసార్లు ఆక్రమణలు తొలగించినప్పటికీ, వ్యాపారులు తిరిగి రోడ్లపైకి వచ్చి ట్రాఫిక్ సమస్యలకు కారణమవుతున్నారని, వారిపై జరిమానాలు విధించడంతో పాటు కేసులు కూడా పెడతామని హెచ్చరించారు. వారంతట వారే ఆక్రమణలను తొలగించాలని లేకుంటే మున్సిపాలిటీ వారు వాటిని తొలగించి, అందుకు అయ్యే ఖర్చులను అక్రమణదారుల నుంచి వసూలు చేయడం జరుగుతుందని ఆయన స్పష్టం చేశారు.

11మంది విలేజ్ సర్వేయర్లు బదిలీ

యడ్లపాడు, జూలై 9 (ఆంధ్రజ్యోతి): మండలంలోని పదకొండు గ్రామసచివాలయాల పరిధిలోని విలేజ్ సర్వేయర్లు (వీఎస్) బదిలీ అయినట్లు తహసీల్దార్ విజయశ్రీ బుధవారం తెలిపారు. ఉమ్మడి గుంటూరు జిల్లా సర్వే, భూరికార్డుల అధికారి ఎ.పవన్‌కుమార్ మంగళవారం సాయంత్రం ఈ మేరకు ఉత్తర్వులు జారీచేశారన్నారు. వీరిలో ఐదుగురు ఇతర మండలాలకు బదిలీ కాగా, ఆరుగురు మండల పరిధిలోని గ్రామాలకు బదిలీ అయ్యారన్నారు. చెంఘీజ్‌ఖాన్‌పేట వీఎస్ గండికోట భవాని ఉన్నవ గ్రామానికి, యడ్లపాడు-2 వీఎస్ షేక్ ఖాజా తిమ్మాపురంనకు, కొండవీడు వీఎస్ బోడుపల్లి శ్రీను లింగారావుపాలెంకు, లింగారావుపాలెం వీఎస్ కట్టెబోయిన దేవేంద్రబాబు చెంఘీజ్ ఖాన్‌పేటకు, సొలస వీఎస్ శానం సందీప్ కొండవీడుకు, తిమ్మాపురం వీఎస్ శంకూరి రమేష్ జాలాదికి బదిలీ అయ్యారన్నారు. కాగా ఇతర మండలాలకు.. యడ్లపాడు-1 వీఎస్ జిట్టా ఝాన్సీ తెనాలి మండలం నందివెలుగుకు, జాలాది వీఎస్ జొన్నలగడ్డ సునీల్‌కుమార్ నాదెండ్ల మండలం గొరిజవోలుకు, కారుచోల వీఎస్ గడ్డం విద్యాసాగర్ చిలకలూరిపేట మండలం పసుమర్రు-1కు, తుర్లపాడు వీఎస్ షేక్ మొహమ్మద్‌హుస్సేన్ నాదెండ్ల మండలం ఎండుగుంపాలెంకు, ఉన్నవ వీఎస్ చాతరాజుపల్లి కల్యాణ్‌కుమార్ నాదెండ్ల మండలం సంకురాత్రిపాడుకు బదిలీ అయ్యారు.

బొల్లాపల్లి, పేరూరుపాడులో వైద్య శిబిరాలు



పరీక్షలు నిర్వహిస్తున్న వైద్యుడు

బొల్లాపల్లి, జూలై 9 (ఆంధ్రజ్యోతి): మండలంలోని పేరూరుపాడు, బొల్లాపల్లి గ్రామాల్లో శివ శక్తి లీలా అంజన్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత మెగా కంటి వైద్య శిబిరాలు నిర్వహించారు. ఈ శిబిరాల్లో ఉచితంగా కంటి పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. కంటి శుక్లాల ఆపరేషన్‌లు అవసరమైన వారికి శస్త్ర చికిత్సలు చేయించటం జరుగుతుందని ఫౌండేషన్ నిర్వాహకులు తెలిపారు. కార్యక్రమాల్లో టీడీపీ నాయకులు బి.శ్రీను, గంగినేని రామయ్య, కాట్ల వెంకటేశ్వర్లు, కాసరగడ్డ హనుమంతరావు, కోటేశ్వరరావు, షేక్ ఖాశిం తదితరులు పాల్గొన్నారు.

రైతు సేవ కేంద్రంలో అర్హుల జాబితా ప్రదర్శన

నరసరావుపేట రూరల్, జూలై 9 (ఆంధ్రజ్యోతి): మండలంలోని ఇక్కుర్రు, రావిపాడు గ్రామాలలోని రైతు సేవా కేంద్రంలో ప్రదర్శించిన అర్హత కలిగిన అన్నదాత సుఖీభవ లబ్ధిదారుల జాబితాను జిల్లా వ్యవసాయ అధికారి ఎం.జగ్గారావు పరిశీలించారు. అన్నదాత సుఖీభవ పథకంలో రైతుల అర్హత స్థితిని తెలుసుకునేందుకు మనమిత్ర వాట్సాప్ నెంబర్ 9552300009కు ఆధార్ నెంబరు మెసేజ్ చేస్తే వారికి అర్హత ఉన్నది లేనిది ఒకవేళ అర్హత లేకపోతే ఏ కారణం వలన అర్హత లేదనేది కారణాలు తెలియచేస్తుందని తెలిపారు. కార్యక్రమంలో నరసరావుపేట సహాయ వ్యవసాయ సంచాలకులు కేవీ శ్రీనివాసరావు, మండల వ్యవసాయ అధికారి ఐ.శాంతి, వ్యవసాయ విస్తరణ అధికారి కే.బ్రహ్మయ్య, గ్రామ వ్యవసాయ సహాయకులు రవితేజ, గ్రామ పెద్దలు, రైతులు పాల్గొన్నారు.

ఎరువుల వాడకాన్ని తగ్గించాలి

● డీడీఏ శివకుమారి

రొంపిచర్ల, జూలై 9 (ఆంధ్రజ్యోతి): రైతులు ఎరువుల వాడకాన్ని తగ్గించాలని వ్యవసాయశాఖ డీడీఏ శివకుమారి బుధవారం తెలిపారు. మండలంలోని మునమాక, ముత్తనపల్లి గ్రామాల్లో వ్యవసాయశాఖ ఆధ్వర్యంలో పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అన్నదాత సుఖీభవ పథకం కింద పేర్లు రాని వారు రైతు సేవా కేంద్రాల్లో ఫిర్యాదు చేయాలన్నారు. పంట బీమా పథకం గురించి వివరించారు. పచ్చిరొట్ట ఎరువుల వల్ల కలిగే ఉపయోగాలను తెలియజేశారు. వీటి వల్ల నేలలో సారం పెరుగుతుందన్నారు. అధిక దిగుబడి ఎలా సాధించాలో తెలిపారు. కార్యక్రమంలో జిల్లా వనరుల కేంద్రం ఏవో అరుణ, ఏవో శివలలిత, వీఏఏ ప్రసన్న, గ్రామ పెద్దలు, రైతులు పాల్గొన్నారు.

పంటల బీమా చేయించుకోవాలి: ఏవో శ్రీలత

నాదెండ్ల, జూలై 9 (ఆంధ్రజ్యోతి): పత్తి పంటను వేసిన, వెయ్యదలచిన రైతులు వాతావరణ ఆధారిత పంటల బీమా చేయించుకోవాలని నాదెండ్ల వ్యవసాయ అధికారి శ్రీలత అన్నారు. మండలంలోని గణపవరం, గున్నంవారిపాలెం గ్రామాల్లో పొలం పిలుస్తోంది కార్యక్రమం బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పంటల బీమా కింద ఎకరానికి రూ.1900 చెల్లిస్తే విపత్కర పరిస్థితుల్లో పంటకు నష్టం వాటిల్లితే బీమా చెల్లిస్తారన్నారు. ఈనెల 15వ తేదీ లోగా బీమా చేయించు కోవాలని సూచించారు. రైతు సేవా కేంద్రాల వద్ద అన్నదాత సుఖీభవ గ్రీవెన్స్‌లో నమోదు చేసుకొనేందుకు ఈ నెల 10వ తేదీవరకు ప్రభుత్వం వెసులుబాటు కల్పించిందన్నారు. అర్హత ఉన్న ప్రతి ఒక్క కౌలు రైతు కౌలు రైతు కార్డు కోసం దరఖాస్తు చేసుకోవాలని కోరారు. ఆయా కార్యక్రమాల్లో సిబ్బంది దీప్తి శ్రీనివాసరావు, లక్ష్మణ్ నాయక్, వెంకటేష్, అశోక్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సినీ నటుడు గుమ్మడి జయంతి

వినుకొండ, జూలై 9 (ఆంధ్రజ్యోతి): రఘుపతి వెంకయ్య అవార్డు గ్రహీత, సినీనటుడు గుమ్మడి వెంకటేశ్వరరావు జయంతిని గుమ్మడి కళాపీఠం కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ముందుగా గుమ్మడి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా గుమ్మడి కళాపీఠం ప్రధాన కార్యదర్శి దేవరపల్లి నాగేశ్వరరావు మాట్లాడుతూ తెలుగు వెండితెరపై తన నటనతో మంత్రముగ్ధులను చేసిన మహనీయుడు గుమ్మడి అని కొనియాడారు. కళాపీఠం సభ్యులకు గుమ్మడి కళాపీఠం వ్యవస్థాపక అధ్యక్షుడు గుమ్మడి వెంకటేశరరావు ప్రమాద బీమా చేయించేందుకు ముందుకొచ్చారని తెలిపారు.